నవతెలంగాణ
మహబూబ్‌నగర్
శుక్రవారం | ఆగస్టు 02. 2024 | www.navatelangana.com

ఉడిత్యాలలో తల్లి పాల వారోత్సవాలు

నవతెలంగాణ- బాలానగర్



మండల పరిధిలోని ఉడిత్యాల గ్రామంలో తల్లి పాల వారోత్సవాల సందర్భంగా గురు వారం అంగన్వాడి 2 కేంద్రంలో అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ మంగమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి కేంద్ర ప్రాథమిక ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ రామలింగం,రామాంజమ్మ పలువురు పాల్గొన్నారు. అనంతరం రామ లింగం మాట్లాడుతూ పిల్లలకు అమృతం లాంటివి పూత పాల కంటే పిల్లలకు పూత పాల కంటే తల్లిపాలే మిన్న అని అన్నారు.

ప్రజలు వ్యాపార రంగంలో రాణించాలి

- వ్యాపార సంఘం మండల అధ్యక్షుడు గంజి కృష్ణ

నవ తెలంగాణ- మిడ్జిల్



అన్ని వర్గాల ప్రజలు వ్యాపార రంగంలో రాణించాలని వ్యాపార సంఘం మండల అధ్యక్షులు గంజి కృష్ణ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గగన్ చక్రవర్తి ఫోటో ఆల్బమ్ షాపును వ్యాపార సంఘం గౌరవ అధ్యక్షులు బాల్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో కొన్ని వర్గాల ప్రజలే వ్యాపారం చేసేవారని ఇప్పుడు అన్ని వర్గాల ప్రజలు కూడా అన్ని రంగాలలో రాణిస్తున్నారని అన్ని వర్గాల పేర్లు కూడా వ్యాపారాలు చేస్తున్నారని తెలిపారు. చాలామంది ఎన్నో ఉన్నతమైన చదువులు చదువుకున్న ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా వ్యాపారం చేసుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో వ్యాపార సంఘం నాయకులు టైలర్ నరసింహ, శ్రీనివాసులు, కుమ్మరి శీను, గంజి శేఖర్, మంగలి శ్రీను, కళ్యాణ్ చక్రవర్తి, జబ్బార్, సిమ్మయ్య, పాల్గొన్నారు.

తల్లిపాలే అమృతం

నవతెలంగాణ - మహమ్మదాబాద్



శిశు ఆరోగ్యానికి పునాది తొలి పోషణ రక్షణ ఇచ్చేదే తల్లిపాలు మాత్రమే అని మహమ్మదాబాద్ ప్రైమరీ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రహమత్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్2లో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పుట్టిన వెంటనే శిశువుకు తల్లిపాలు పట్టించాలన్నారు.6 నెలల వయస్సు వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ మల్లమ్మ, అంగన్వాడీ టీచర్ ప్రియాంక,ఆయ శివమ్మ, గర్భిణీ స్త్రీలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ కు గ్రీన్ సిగ్నల్ పట్ల హర్షం



నవతెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం ద్వారా పెండింగ్ లో ఉన్న వాటిని పరిష్కరించుకునే అవకాశం కల్పించడం పట్ల జిల్లా రియల్ ఎస్టేట్ అసోసియేషన్ జేఏసీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో రియల్ ఎస్టేట్ అసోసియేషన్ జేఏసీ కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహించారు.జేఏసీ నాయకులు చందు యాదవ్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ కి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ద్వారా ప్లాట్లను రెగ్యులరైజ్ చేసి బ్యాంకులో లోన్ల విషయమై పొజిషన్, లీగల్ క్లియరెన్స్ వచ్చే విధంగా ప్రభుత్వం మార్గదర్శకాలు ఇవ్వాలని వారు కోరారు. పట్టణ కేంద్రాల్లో, మేజర్ గ్రామపంచాయతీలో , పల్లెల్లో ప్రస్తుతం మార్కెట్ రేట్ ధరలనుకున్న సమీక్షించి కొత్త ధరలు నిర్ణయించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రియల్ ఎస్టేట్ గత కొంతకాలంగా తప్పుడు ప్రచారాలతో కుదేలై ఇప్పటికి రియల్ ఎస్టేట్ వ్యవస్థ పుంజుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పలు సార్లు పెంచిన రిజిస్ట్రేషన్ ఫీజుల వల్ల ప్రస్తుత గవర్నమెంటు ధరల కంటే మార్కెట్ ధర తక్కువ గా కొన్ని ప్రాంతాల్లో ఉందని వాటిని దృష్టిలో ఉంచుకొని ఎల్లారీస్ మార్గదర్శకాలు ప్రభుత్వం ఇవ్వాలని వారు కోరారు. రియల్ ఎస్టేట్ పై ఆధారపడ్డ ఏజెంట్లకు, జీపి లేవట్ల ద్వారా తక్కువ ధరలకు సొంతం చేసుకోవాలనుకున్న కస్టమర్లకు ఇప్పుడు వచ్చిన మూడ,రేరా డిటిసిపి లేవట్ల వల్ల సామాన్యుడు కొనలేని స్థితిలో ఉన్నారని తెలిపారు. సామాన్యులు రియల్ ఎస్టేట్ ప్లాట్లు చేరుకున్నాయని పరిస్థితి ఉందన్నారు. గతంలో జీపి లేఔట్లను డబ్బులు కట్టి రిజిస్ట్రేషన్లు కాకుండా ఇబ్బంది పడుతున్న కష్టమర్లకు కటాఫ్ డేటు పెట్టి వెసులుబాటు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు చందు యాదవ్ రవి కిరణ్, ప్రవీణ్ కుమార్, రఘు యాదవ్ ,పరశురాం రమేష్ యాదవ్ ,భాస్కర్ దినేష్ రామకృష్ణ శంకర్ పాల్గొన్నారు.

మాదిగ అమరవీరుల పోరాటమే 'ఎస్సీ వర్గీకరణ'

- మాదిగ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకులు వాడియాల కృష్ణయ్య

మిడ్జిల్ : మాదిగ మాదిగ ఉప కులాలకు రిజర్వేషన్లు లేక పోవడంతో ఒకే సామాజిక వర్గం అన్ని రిజర్వేషన్ ఫలాలు పొందుతున్నారని మంద కృష్ణ మాదిగ గత 30 సంవ త్సరాల నుండి అలుపెరుగని పోరాటఫలితమే నేడు సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణకు న్యాయ మైనదని,తీర్పురావడం మాదిగ అమం వీరుల పోరాటమే ఫలితం విజయమైందని మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు వాడ్యాల్, కృష్ణయ్య, జిల్లా నాయకులు విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ సుదర్శన్ ఉన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సురేష్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలేసి మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో బరిగేలా బాలయ్య, మాజీ జెడ్పీటీసీ శశిరేఖ బాలు, భీమ్ రాజ్, ఎమార్పీఎస్ మాజీ అధ్యక్షులు గణేష్ మాదిగ వెంకటయ్య, సుకుమార్, రవీంద్ర, రవి, పరశురాం, రాజు, సురేష్ కుమార్, ప్రశాంత్ వంశీ,రాజు, ధనరాజ్, శివ, రాములు, భరత్, కుమార్, పాల్గొన్నారు.

బాలానగర్ బ్యాంకులో సిబ్బంది తక్కువ ఖాతాదారులు ఎక్కువ.

- వినియోగదారులకు సేవలు అందించలేకపోతున్నాం : బ్యాంకు మేనేజర్

నవతెలంగాణ-బాలానగర్



బాలానగర్ స్టేట్ బ్యాంక్ ఇండియా ఒకటిలో ఖాతా దారులు ఎక్కువ ఉండటంతో సిబ్బంది లేక పోవడంతో వినియోగదారులకు సేవలు అంది ంచడంలో ఇబ్బంది కలుగు తుందని బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరావు అన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ ఉండటంతో ఈ బ్యాంకులో ఖాతా దారులు ఎక్కువగా ఉన్నారు. మహాలక్ష్మి గ్రూప్ ఖాతాదారులు ఎక్కువగా ఉండటంతో వినియోగదారులకు సేవలందించడంలో జాప్యం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం రైతులకు రుణమాఫీచేయటంతో ఒకేసారి బ్యాంకుకు రావడంతో ఇబ్బందులు పడుతున్నామని ప్రస్తుతం ఫీల్డ్ మేనేజర్ లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని అన్నారు. గుండెడు మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి బాలానగర్లు మండల కేంద్రంలో రెండు ఎస్బీఐ బ్యాంకులో ఉన్నప్పటికీ కొంతమంది ఖాతాదారులను మరో బ్యాంకుకు మార్చాలని ఆయన అన్నారు. ప్రస్తుతం ఉన్న రెండో బ్యాంకులో ఖాతాదారులు లేకపోవడంతో ఉన్న సిబ్బంది వట్టిగానే ఉంటున్నారని కొన్ని గ్రామాలనుఆ బ్యాంకుకు మార్చాలని డిమాండ్ చేశారు

దళిత సమాజంలో అంతర్గత సమానత్వం కోసమే వర్గీకరణ

నవతెలంగాణ-మహబూబ్‌నగర్

దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన వర్గీకరణ అమలు చేయాలని ఇచ్చిన తీర్పు దళిత సమాజంలో అంతర్గత సమానత్వం కోసమే అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వినోద్ కుమార్ అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాల యంలో విలేకరులతో మాట్లాడుతూ దళిత సమాజాన్ని పట్టిపీడిస్తున్న వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం కాంగ్రెస్ నిరంతరం న్యాయ పోరాటం చేయడం వల్లనే వర్గీకరణ విషయంలో సుప్రీం కోర్టు వర్గీకరణను సమర్థిస్తూ తీర్పు ఇచ్చిందని తెలిపారు. తెలంగాణ అసెంబ్లీలో వర్గీకరణ అమలు తీరుతెన్నులపై కాంగ్రెస్ పార్టీ చర్చ చేయడానికి సిద్ధంగా ఉన్న ఆనాటి నుండి నేటి వరకు దళిత వ్యతిరేకంగా పనిచేసిన టిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు గందరగోళం చేయడం సరైనది కాదన్నారు.ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ చెందిన దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ , పీజీ మహిళా కళాశాల ప్రిన్సిపాల్‌గా రాజేంద్రప్రసాద్

నవతెలంగాణ-మహబూబ్‌నగర్

ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ అండ్ పీజీ అటానమస్ కళాశాల ప్రిన్సిపల్ గా ప్రొఫెసర్. రాజేంద్రప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. గురువారం ఆయనకు కళాశాల టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ ఘనంగా స్వాగతం పలికారు. మొదటగా ఎకనామిక్స్ లెక్చరుగా 02-11-1998 న ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బాన్సువాడలో తన ప్రస్థానం మొదలైంది. తర్వాత ప్రిన్సిపాల్ గా పదోన్నతిపై 29 -03- 2016 న బి.ఆర్. అంబేద్కర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరడం జరిగింది. ప్రస్తుతం ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ అండ్ పీజీ అటానామస్ కళాశాల ప్రిన్సిపల్‌గా జనరల్ ట్రాన్స్ఫర్స్ లో కళాశాలకు రావడం జరిగింది. ప్రొఫెసర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూతరమై కళాశాలకు హెూదా పొందడం అభినందనీయన్నారు.

హరికిషన్ సూర్జిత్ సింగ్ ,కృష్ణమూర్తికి ఘన నివాళ్లు

- ప్రజాస్వామ్య లౌకిక శక్తులను ఐక్యం చేసిన హరికిషన్ : సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు
- భూస్వాములను దొరలను ఎదిరించిన కృష్ణమూర్తి : సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కిల్లే గోపాల్
- ఘనంగా హరికిషన్ సూర్జిత్ సింగ్ 16వ, కృష్ణమూర్తి 18వ వర్ధంతి



మాట్లాడుతున్న సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రాములు

నవతెలంగాణ- మహబూబ్ నగర్

దేశంలో బీజేపీ మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజా స్వామ్య లౌకిక శక్తులను ఐక్యం చేసి పోరాడిన గొప్ప నాయకుడు హరికిషన్ సూర్జిత్ సింగ్ అని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రాములు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) జిల్లా పార్టీ కార్యాలయంలో హరికిషన్ సింగ్ సూర్జిత్16వ వర్ధంతి,కృష్ణమూర్తి18వ వర్ధంతి సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి జీవిత చరిత్రలు తెలియజేసే అవకాశం వచ్చిందన్నారు.హరికిషన్ సూర్జిత్ పదహారేళ్ల వయసులోనే జాతీయ జెండాను ఎగురవేసి జైలుకు వెళ్లారని ఆయన గుర్తుచేశారు. జీవితంలో 10 సంవత్సరాల జైలు జీవితం, 8 సంవత్సరాలఅజ్ఞాతవాసం గడిపారని తెలిపారు.1935లో పార్టీ సభ్యత్వం స్వీకరించి ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో కేంద్ర కమిటీ సభ్యులుగా సుదీర్ఘకాలం పని చేశారని తెలిపారు.1964లో పార్టీ చీలిక తర్వాత సీపీఐ(ఎం) పార్టీ పొలిటి బ్యూరో సభ్యులుగా,సీపీఐ(ఎం) పార్టీ అఖిలభారత కార్యదర్శిగా ,కిసాన్ సభకు సుదీర్ఘకాలం ఆలిండియా అధ్యక్షులుగా పనిచేశారని గుర్తు చేశారు. యూనైటెడ్ ఫ్రంట్,నేషనల్ ఫ్రంట్ ఏర్పాటులో కీలక భూమిక పోషించారాని తెలిపారు.

మతోన్మాద బీజేపీకి వ్యతిరేకంగా లౌకిక ప్రజాస్వామ్య శక్తులను ఐక్యం చేసి పోరాడిన మహాగొప్ప నేతని కొనియాడారు.అనంతరం సీపీఐ(ఎం) జిల్లా సీనియర్ నాయకులు కిల్లే గోపాల్ మాట్లాడుతూ కృష్ణమూర్తి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దళ నాయకుడిగా భూస్వాములను, దొరలను నైజాం రజాకార్లను ఎదుర్కొని ప్రజలకు అండగా నిలిచారని తెలిపారు.గ్రామ రాజ్యాలను ఏర్పాటు చేశారని, చాకలి ఐలమ్మకు భూమిని ఇప్పించడంలోనూ ధాన్యాన్ని ఇంటికి చేర్చడంలోనూ విరోచితమైన పాత్ర పోషించారన్నారు. నల్గొండ, రంగారెడ్డి, వరంగల్, జనగామ, ఇబ్రహీంపట్నం, తదితర ఏరియాల్లో ప్రజలను సమీకరించి నైజాం నవాబుకు వ్యతిరేకంగా, భూస్వాములకు,పటేల్ పట్వారిలకు వ్యతిరేకంగా సాయుధ పోరాటంలో పాల్గొన్న నాయకుడని తెలిపారు.సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులుగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా అనేక సేవలు అందించారన్నారు.సూర్జిత్ అఖిలభారత కార్యదర్శిగా తెలంగాణ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు అనేక సలహాలు, సూచనలు అందించారని తెలిపారు.వారి మార్గదర్శకత్వంలో పార్టీ పురోగమించిందన్నారు.వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఇందులో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి ,రాజ్ కుమార్, వెంకటేష్, సురేష్ ,ప్రశాంత్, దిలీప్ ,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

సంపత్ కుమార్ సింగ్ కు సమస్యలతో స్వాగతం

- జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ సంపత్ కుమార్ సింగ్ కు సీపీఐ(ఎం) వినతి



నవతెలంగాణ- మహబూబ్‌నగర్

జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి సూపర్డెంట్ గా వచ్చిన సంపత్ కుమార్ సింగ్ సమస్యలతో కూడిన వినతి పత్రం ఇచ్చి సీపీఐ(ఎం) నాయకులు స్వాగతం పలికారు.గురువారం సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జనరల్ ఆస్పత్రి సూపరిండెంట్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయనకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి , నగర నాయకులు రాజ్ కుమార్ ముక్తార్ ఖాన్ బొకే ఇచ్చి శాలువాతో సత్కరించారు. సీపీఐ(ఎం) నిర్వహించిన సర్వే లో వచ్చిన సమస్యలు హాస్పిటల్లోని పలు సమస్యలను పరిష్కరించాలన్నారు. రోగుల పట్ల సహృదయంతో డాక్టర్లు వ్య వహ రించాలన్నారు. అన్ని రకాల పరీక్షలు మందులు సరఫరా చేయాలని. సూపర్ స్పెషాలిటీ వైద్యం అందేరకంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ,ఖాళీ డాక్టర్ పోస్టుల భర్తీకి కృషి చేయాలని, హాస్పిటల్లో కిటికీలు మొత్తం పగిలి ఉన్నాయని, వాటి వల్ల ఈగలు దోమలు లోపలికి ప్రవేశించి రోగులకు ఇబ్బంది గురి చేస్తున్నారన్నారు. ఫ్యాన్లను, లైట్లు రిపేరు చేయాలన్నారు. మరుగు దొడ్లకు తలుపులు, కిటికీలు సక్రమంగా అమర్చాలన్నారు.రోగులకు అందించే ఆహారం నాణ్యంగా ఉండేలా చూడాలని, ఓపికి మరో కౌంటర్ పెంచాలని డిమాండ్ చేశారు. అత్యవసర చికిత్సలో (ఎమర్జెన్సీ వార్డులో) డాక్టర్లు సిబ్బంది సంఖ్య పెంచాలని వారు తెలిపారు.సీజనల్ వ్యాధులు ప్రబలినప్పుడు అదనపు వార్డులు ఏర్పాటు చేయాలన్నారు. డెంగ్యూ ,మలేరియా, టైఫాయిడ్ తదితర రోగాల బారిన పడిన వారికి అత్యవసర చికిత్సలు అందించడానికి అధిక సిబ్బందిని కేటాయించాలన్నారు. నిపుణులైన డాక్టర్లను ఏర్పాటు చేయాలని, అవసరమైన సిబ్బందిని నియమించు కోవాలనివారు సూపర్డెంట్‌కు విన్నవించారు. సూపర్డెంట్ స్పందించి పేదలకు వైద్యం అందిం చడానికి వచ్చిన నాకు మీ సహాయ సహకారాలు అందించాలని ,మా తండ్రిగారు కూడా సూపర్డెంట్ గా ఇక్కడే పని చేశారని గుర్తుచేవారు. నా వంతు సేవలు జిల్లా ప్రజలకు కచ్చితంగా అందిస్తానని, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీనిచ్చారు.

మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



సామాజిక సేవా కార్యక్రమాల్లో తమ వంతు భాగస్వామ్యం అవుతా మని జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ ఇమ్రాన్ అన్నారు. జిల్లా మహిళా కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు, సీనియర్ నాయకురాలు బెక్కరి అనిత జన్మదినాన్ని పురస్కరించుకొని గురు వారం జిల్లా కేంద్రంలో ఇమ్రాన్ ఆధ్వర్యంలో నలుగురు మైనార్టీ మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు బెక్కరి అనిత కాంగ్రెస్ పార్టీకి ఎన్నో ఏళ్ల నుంచి సేవలు అందిస్తున్నారని తెలిపారు.ఆమె భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం బెక్కరి అనితచే కేక్ కట్ చేసి ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అవేజ్ అహ్మద్, నాయకులు మోయిజ్, ఆ తహారుద్దీన్, ఫెరోజ్, అక్రార్, సమీర్, జమీర్, హసన్, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

పాలమూరు యూనివర్సిటీ పీజీ పరీక్ష డేట్స్ పొడగించాలి



నవతెలంగాణ- మహబూబ్ నగర్

నిన్న వచ్చిన టైమ్ టేబుల్ పాలమూరు యూనివర్సిటీ పరిదిలో పీజీ ఎగ్జామ్స్ డేట్స్(9 నుంచి 21) కి ముగిస్తున్నాయి. డీఎస్సీ ఎగ్జామ్స్ 5వరకు ఉన్నాయి. కావున కొంత మంది విద్యార్థులకు ఎగ్జామ్స్ కి చదువుకునేందుకు సమయం సరిపోదని,19 కి రాఖీ పౌర్ణమి ఉందన్నారు. ఆ రోజు కూడా ఎగ్జామ్ వుందన్నారు.21 నుంచి నెట్(ఆర్ఫ్ స్టూడెంట్స్)ఎగ్జామ్స్ ఉన్నాయన్నారు. కావున సమస్యలను అధీనంలో ఉంచుకొని మళ్ళీ పరీక్ష డేట్స్ మార్పులు చెయ్యాలని పాలమూరు యూనివర్సిటీ ఎక్సమినేషన్ కంట్రోలర్ రాజ్ కుమార్ సార్‌కి రూప్ సింగ్, జగదీష్, గోపాల్, నవీన్, అనిల్, ప్రవీణ్, నవీన్ కుమార్ , మహేష్, మరి కొందరు కలిసి వినతిపత్రం పత్రం ఇచ్చారు.

ఉపాధ్యాయుల జీవితాల్లో వెలుగులు నింపిన 'సీఎం '

నవతెలంగాణ- మహబూబ్ నగర్

గత 9 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీలు అత్యంత పారదర్శకంగా చేపట్టి ఉపాధ్యాయుల జీవితాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెలుగులు నింపారని ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫారుఖ్ హుస్సేన్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయుల కృతజ్ఞత సభలో ముఖ్య అతిథిగా పాల్గొంటున్న సీఎం రేవంత్ రెడ్డి గత రెండేళ్లుగా పెండింగ్ ఉద్యోగుల బిల్లులు, 4 డీఏలు, పీఆర్సీ ప్రకటించి ఆర్థికంగా ఆదుకోవాలని ఫారూఖ్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు.

విజయ ఆగ్రో టెక్ పరిశ్రమలో నకిలీ ఎరువులు ?

- వ్యవసాయ శాఖ అనుమతి లేకపోవడంతో సీజ్: ఏవో ప్రశాంత్ రెడ్డి
- నకిలీదా లేదా అని నిర్ధారించేందుకు ల్యాబ్ టెస్టింగ్‌కు తరలింపు



నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండలం గౌతాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేయబడిన విజయ ఆగ్రో టెక్ పరిశ్రమలో అనుమానాస్పస్థితిలో నకిలీ ఎరువులను తయారు చేస్తున్నారన్న సమాచారంతో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్, స్థానిక వ్యవసాయ శాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి, స్థానిక ఎస్సై తిరుపాజి గురువారం విచారణ నిర్వహించారు.వ్యవసాయ శాఖ అనుమతులు లేకుండానే కొన్నేళ్ల నుండి పరిశ్రమ యజమాని మధుకర్ రెడ్డి ఉత్పత్తులు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం నుంచి వ్యవసాయ శాఖ నుంచి పొందిన అనుమతి పత్రాలు చూయించాలని వ్యవసాయ అధికారి వెంకటేష్ ప్రశ్నించారు. దీంతో పరిశ్రమ యజమాని మధుకర్ రెడ్డి పొంతన లేని సమాధానాలు, అనుమా నాస్పదంగా ఉన్న అనుమతి పత్రాలు చూయించారు. ఉత్పత్తి అయిన ఎరువులను ల్యాబ్ టెస్టింగ్ పంపించడం జరుగుతుందని పేర్కొ న్నారు. అధికారులు పరిశ్రమను తాత్కా లింగంగా మూసివేసి సీజ్ చేశారు. సమగ్ర విచారణ అనంతరం కేసు నమోదు చేస్తామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్, మండల వ్యవసాయ అధికారి ప్రశాంత్ రెడ్డిలు వెల్లడించారు. ఈ పరిశ్రమ స్థాని కంగా ఏర్పాటు అయినప్పటికీ స్థానిక రైతన్న లకు ఎలాంటి ఉత్పత్తులు అందజేయ లేద న్నారు. పరిశ్రమ బండారం బయటపడే అవ కాశం ఉందనే అను మానంతో ఈ రసా యన ఎరువులు ఎక్కడ నుండి వస్తాయో ఎవరికి సరఫరా చేస్తారో తెలియని పరిస్థితి ఉన్నది.ఎస్సై కేసు నమోదు చేసుకొని దర్యాప్తునట్టు తెలిపారు.

ఉపాధి పనుల్లో బయటపడ్డ అవినీతి

- రూ. 61లక్షల 9వేలు రికవరీకి ఆదేశం
- ఈజీఎస్ సిబ్బందిపై ఆగ్రహం



బల్మూరు : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో భాగంగా జరిగిన అనేక పనులలో అవినీతి బయటపడ్డ దంతం చోటు చేసుకుంది. బుధవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జరిగిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల ప్రజా వదిక సమావేశం జరిగింది.ఈ సందర్భంగా మండలంలోని 23 గ్రామ పంచా యతీలలో జరిగిన ఉపాధి పనులలో సంబంధిత సిబ్బంది మరియు పంచాయతీ కార్యదర్శులు సరైన పర్యవేక్షణ లేక మరియు ఇతర కారణాలవల్ల ఆరు లక్షల పంతొమ్మిది వేల పైచిలుకు రికవరీలకు దొరికారు. ఉపాధి పనులు జరుగుతున్న సమయంలో కొందరికి పనులకు రాకున్నా మస్టర్లు వేయడం మరోచోట పనులు జరగకుండా జరిగినట్లుగా మరోచోట చెట్లు నాటుకున్న నాటినట్లు మొక్కలు ఎండిపోతున్న పట్టించు కోకపోవడం మట్టి పనులు చేయకుండా చేసినట్లుగా ఇంకుడు గుంతలు తీయకుండా తీసినట్లుగా వంటి ఎన్నో రకాల పనులు తమ ఇష్టానుసారంగా పనులు నిర్వహించినట్లు సామాజిక అ బృందం తనిఖీవారు గ్రామ సభలలో ప్రజల ఆమోదం మేరకు రిపో ర్టులు తెచ్చినట్లు బృందం సభ్యులు వెల్లడించారు.ఇలాంటి విషయాలపై సంబంధిత ఈజీఎస్ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు సంబంధిత అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహించారు అటూ డీఆర్డీఓ ఓబులేసు సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ఎంపీడీవో రాఘవులు డీఆర్డీఓ ఓబులేషు ఏపీవో సువర్ణ ఆయా గ్రామాల సిబ్బంది అధికారులు పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.


ఘనంగా ఆటో డ్రైవర్ల దినోత్సవ వేడుకలు

మహబూబ్ నగర్ :ఐఎన్టీయూసీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మల్లి కార్జున్ చౌరస్తాలో గురువారం ఆటో డ్రైవర్ల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్.వినోద్ కుమార్, ఆటో యూనియన్ నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు.కార్యక్రమంలోఐఎన్టీయూసీ జిల్లాఅధ్యక్షుడు రాములుయాదవ్, ఐఎన్టీయూసీ ఆటోయూనియన్ పట్టణ అధ్యక్షులు షేక్ బాబుమియా, నాయకులు హాష్మీ, వినయకుమార్, రాజు, మహేష్ కుమార్, సత్యం, కృష్ణారెడ్డి, గోపాల్, ఆంజనేయులు, రవి, ప్రకాశ్, శేఖర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

- జిల్లా వైద్యాధికారిగా ప్రశంసలు అందుకున్న సుధాకర్ లాల్
- నేడు బదిలీపై వెళ్ళిపోతున్న...

వేలాది మందిని కాపాడిన మానవ రూపం సుధాకర్ లాల్







నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

అక్క చివరి కోరిక మేరకు వైద్యుడైయ్యాడు. తండ్రి పనిచేసిన ఆసుపత్రిలోనే వైద్యుడిగా పనిచేసిన జిల్లా వైద్యాధికారి సుధాకర్‌లాల్. వృత్తి పరంగా ఎంత ఒత్తిడి ఉన్నా మొహంలో చిరునవ్వు చూస్తుంటే మనకున్న రోగాలు సైతం మటు మాయమై పోతాయి. సొంత జిల్లాలోనే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా సుధీర్ఘ కాలం సేవలందించి కలెక్టర్ మంత్రులు ఎమ్మెల్యేల చేత శభాష్ అనిపించుకున్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో వైద్య పరంగా ఏచిన్న సమస్య వచ్చినా స్పందించి పరిష్కారం చేసే అధికారిగా మంచి పేరుంది.వైద్య సేవలలో తనదైన మార్క్ సంపాదించి ఈ ప్రాంత ప్రజలకు ఆరాధ్య దేవుడయ్యాడు.వైద్య సేవలు అవసరం అనుకుంటే మధ్యరాత్రి సైతం స్పందించి ప్రాణా పాయం కలిగిన వ్యక్తికి పునరుద్యోవం పోసే వాడు. ఈఔషధి అమలులో 2017 మరియు 2018 వరుసగా రెండు సార్లు మన జిల్లనే ప్రథమ స్థానం లభించడం ఆయన చలువే. తన సిబ్బంది చేత నిర్విరామంగా పని చయిస్తూ వారిని సమ న్వయం చేసుకుంటూ ఉత్తమ సేవలు అందించడం వల్లనే ఈగుర్తింపు లభించడం జరిగింది. 2017 తట్టు, రూబెల్ల వాక్సిన్ నమోదులో రాష్ట్ర స్థాయిలో మన జిల్లానే ప్రథ మ స్థానం రావడం మనకు తెలుసు. 2018 లో తెలంగాణ రాష్ట్ర స్థాయి ఉత్తమ జిల్లా అధికారిగా అప్పటి జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుతో ఇన్సెంటివ్ అవార్డు తీసు కోవడం మనందరికీ గర్వకారణం.2018 వైద్య సేవల్లో అందించిన విశేష సేవలకు మలేషియాలో కీర్తి రత్న అవార్డుతో సత్కారం చేశారంటే ఈయన సేవలు ఎంత ప్రాధాన్యతను సంతరించుకున్నాయో మనకు తెలుస్తుంది.జిల్లా ఏర్పడినప్పటీ నుంచి ప్రతీ సంవత్సరం జిల్లా స్థాయి ఉత్తమ అధికారిగా అవార్డు లొచ్చాయి. కరోనా వంటి విపత్కర సమ యంలో సైతం మనోనిబ్బరంతో కృషిచేసి వేలాది మంది ప్రాణాలు కాపాడిన మానవ రూపంలో ఉన్న దేవుడు అని చెప్పవచ్చు.వైద్య రంగంలో రాష్ట్ర స్థాయిలో మన జిల్లాను ఉత్తమ స్థానంలో నిలిపి రాష్ట్రంలోనే కాక దేశంలోనే పేరు తెచ్చారు. 2023 లో అజాదీక అమృత్ మహెూత్సవాల్లో మన జిల్లా మొదటి స్థానం అప్పటి రాష్ట్ర వైద్య అరోగ్య శాఖ మంత్రి వర్యులు హరీష్ రావు గారిచే అవార్డులు. అందుకున్నారు. రెడ్ క్రాస్ ఛైర్మన్‌గా అందించిన సేవలకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌చే మూడు సార్లు సేవా అవార్డులు, గోల్డ్ మెడల్స్ మరెన్నో సత్కారాలు లభించాయి.రెడ్ క్రాస్ అధ్వర్యంలో అత్యధిక బ్లడ్ దోనేషన్స్ సేకరించి రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపును సాధించారు.రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ప్లాస్మా డొనేషన్ లో దేశంలోనే మన జిల్లా కు ప్రత్యేక గుర్తింపు రావడం విశేషం.



ముర్రుపాలు బిడ్డకు శ్రేష్టకరం



నవతెలంగాణ -అమరచింత

పుట్టిన వెంబడే బిడ్డకు ముర్రుపాలు పట్టించడం శ్రేష్టకరమని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నిఖిత గర్భిణులకు సూచించారు. గురువారం అమరచింత మండల కేంద్రంలోని ఒకటో అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ నిఖిత మాట్లాడుతూ గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లులు ముర్రుపాలు పట్టించాలని అప్పుడే పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ నర్మద, ఆశా వర్కర్లు సంధ్య, సుధా, అంగన్‌వాడీ టీచర్లు నాగేంద్రమ్మ, బాలేశ్వరి, రాధికా తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న అధికారులకు సన్మానం



నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు తహసీల్దార్ కార్యాలయంలో పనిచేసి బదిలీపై వెళ్తున్న సర్వేయర్ శ్రీనివాస్ యాదవ్, శ్రీరంగాపురం మండలం నుంచి బదిలీపై వచ్చిన ఆర్ఐ రాధాకృష్ణన్‌ను గురువారం తాసీల్దారు లక్ష్మి ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యోగికి బదిలీ తప్పవని ఎక్కడికి వెళ్లినా ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వర్తించాలన్నారు. అనంతరం సర్వేర్ శ్రీనివాస్ యాదవ్, ఆర్ఐ రాధాకృష్ణన్ సిబ్బందితో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ కే.లక్ష్మీకాంత్, సిబ్బంది జ్యోతి, మదన్ కుమార్, సురేష్, శ్రీను, వంశీ, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

46 మంది బాల కార్మికులకు విముక్తి

- ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం
- ఎస్పీ రావుల గిరిధర్



నవతెలంగాణ- వనపర్తి రూరల్

జిల్లాలో 46 మంది బాలకార్మికులకు విముక్తి కల్పించినట్లు ఎస్పీ రావుల గిరిధర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 1 నుంచి జూలై 31 వరకు చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ 10 కార్యక్రమం అన్ని శాఖల సమన్వ యంతో విజయవంతమయ్యిందన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం సంవత్సరంలో రెండుసార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్ కోసం జిల్లా పరిధిలో ఒక సబ్ ఇన్‌స్పెక్టర్, ముగ్గురు కానిస్టేబుల్స్, ఒక మహిళా కానిస్టేబుల్ ప్రత్యేకంగా నియమించి చైల్డ్ లైన్‌తో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా ముమ్మర తనిఖీలు చేపట్టి రెండు నెలల్లో 46 మంది బాల కార్మికులను గుర్తించి అన్ని శాఖల సమన్వయంతో వారికి విముక్తి కల్పించినట్లు తెలిపారు. ఎవరైనా పిల్లలను పనిలో పెట్టుకున్నా ఎక్కడైనా తప్పిపో, వదిలి వేయబడ్డ పిల్లలను గుర్తిస్తే వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. జిల్లాలో బాల కార్మికులను పెట్టుకున్న వారిపై రెండు కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. బాల కార్మికులను పనిలో పెట్టు కుంటే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆపరేషన్ ముస్కాన్ 10ని విజయవంతానికి కృషిచేసిన వివిధ శాఖల అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

కానిస్టేబుల్ సస్పెండ్

ఖిల్లాగణపురం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ టి. కిషోర్ కుమార్‌రెడ్డిని సస్పెండ్ చేసినట్లు ఎస్పీ గిరిధర్ ఒక ప్రకటనలో తెలిపారు. పదరా పోలీస్‌స్టేషన్ ఎదుట వాహనాల తనిఖీలో భాగంగా అటు నుంచి వస్తున్న కానిస్టేబుల్ టి.కిషోర్ కుమార్‌రెడ్డి వాహనాన్ని ఆపి డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ చూపించమని అడిగారు. దీంతో కిషోర్‌కుమార్‌రెడ్డి విధుల్లో ఉన్న ఎస్సై, కానిస్టేబుల్స్‌ను దుర్భాషలాడడంతో పాటు హెడ్ కానిస్టేబుల్ బాలు నాయక్‌పై దాడి చేయడంతో ఎఫ్ఐఆర్ నమోదు చేశారన్నారు. దీంతో శాఖపరమైన విచారణ అనంతరం కానిస్టేబుల్ కిషోర్‌కుమార్‌రెడ్డిని సస్పెండ్ చేసినట్లు ఎస్పీ తెలిపారు.

సీఎం రేవంత్‌రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలి

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నిరంజన్‌రెడ్డి

నవతెలంగాణ-వనపర్తి రూరల్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కి బేషరతుగా క్షమాపణ చెప్పాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీలో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అక్కలను నమ్ముకుంటే మునుగుతారు అని ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి ని అవమానించిన ముఖ్యమంత్రి బేసరత్తుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయలేక, రైతులు, నిరుద్యోగులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా, ఆరోగ్య కార్యకర్తలు, ఆటో యూనియన్ కార్మికులు ఆందోళనలు చేస్తుంటే వారి దృష్టి మరల్చడానికి రాజకీయ ప్రేరేపిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. క్షుద్ర రాజకీయాలు చేస్తున్న ముఖ్యమంత్రి మునిగిపోవడం ఖాయమని ఆయన అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇండ్లకు వెళ్లి బేరసారాలు చేస్తున్న రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. గతంలో చట్టబద్ధంగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను విలీనం చేసుకున్న సంగతి అందరికి తెలుసన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హోల్ సేల్‌గా రైతులను మోసం చేసిందని ఆరోపించారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని అహంకారం పనికిరాదన్నారు. 2018 ఎన్నికల్లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానన్న మాటకు మీరు కట్టుబడి ఉన్నార అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు ఆటకెక్కించి కాలయాపన చేస్తూ నమ్మిన ప్రజలను మోసం చేశారన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, నాయకులు బి.లక్ష్మయ్య , వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, మాణిక్యం, విజయ్‌కుమార్, గంధం పరంజ్యోతి, నందిమల్ల అశోక్, కంచరవి, నాగన్న యాదవ్, ఉంగ్లం తిరుమల్, ప్రేమ్ నాథ్ రెడ్డి , గిరి జోహెబ్, రాము, తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం చేసిన మీరా..ప్రభుత్వాన్ని నిందించేది

- బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ-పెబ్బేరు

పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం చేసిన మీరు కొత్తగా కొలువు దీరిన ప్రభుత్వాన్ని నిందించడమా బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్‌గౌడ్ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిని ప్రశ్నించారు. గురువారం పెబ్బేరు ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాటాడుతూ నిరంజన్‌రెడ్డి బుధవారం మండలంలోని గుమ్మడం, పాతపల్లి గ్రామాల్లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సందర్శించి ఇంకా పూర్తి కా లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తారా అని అన్నారు. 2021లో శంకుస్థాపన చేసిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను మీ ప్రభుత్వ హయాంలో పూర్తి చేయాల్సింది పోయి కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వాన్ని నిందిస్తారా అని ప్రశ్నించారు. మీరు అసంపూర్తిగా వదిలేసిన పనులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేస్తుందన్నారు. గుమ్మడం గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులతో సంబంధిత కాంట్రాక్టర్లు డబ్బులు వసూలు చేశారని, అలాంటిది కాంగ్రెస్ ప్రభుత్వంలో జరగవన్నారు. అభివృద్ధి విషయంలో సలహాలిస్తే స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నామని నిందలు వేస్తే సహించేది లేదన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకుడు రంజిత్ కుమార్, మాజీ సర్పంచ్‌లు సురేందర్ గౌడ్, రవీందర్ నాయుడు, మండల సీనియర్ నాయకులు దయాకర్ రెడ్డి, రాములు యాదవ్, మేస్త్రి రాములు రామన్ గౌడ్, రంగా యాదవ్, రాములు, బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి

నవతెలంగాణ- పెబ్బేరు

గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన పెబ్బేరు మండలం 44వ జాతీయ రహదారిపై ఆదర్శ పాఠశాల సమీపంలో గురువారం చోటుచేసుకున్నది. ఎస్సై హరిప్రసాద్‌రెడ్డి వివరాల మేరకు పెబ్బేరులోని ఫొటో స్టూడియోలో పనిచేస్తున్న మధు (19) వైశాఖపూర్ లో ఫొటోలు తీసేందుకు బైక్‌పై వెళ్తుండగా హైదరాబాదు నుంచి కర్నూల్ వైపు వెళ్తున్న గుర్తుతెలియని వాహనం మోటార్ సైకిల్‌ను వెనక నుండి ఢీ కొట్టడంతో తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

క్షేత్రస్థాయికెళ్లి పంటల నమోదు చేయాలి

- అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఆదర్శ్ సురభి
- అమ్మ ఆదర్శ పాఠశాలలో అపరిశుభ్రతపై ఆగ్రహం
- రంగనాయక స్వామి ఆలయం సందర్శన



కంచిరావుపల్లిలో క్రాఫ్ బుకింగ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ-పెబ్బేర్

రైతులు సాగు చేసిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నమోదు చేయాలని, లేదంటే చర్యలు తప్పవని కలెక్టర్ ఆదర్శ్ సురభి వ్యవసాయాధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం ఆయన అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి పెబ్బేరు మండలం కంచిరావుపల్లి శివారులో చేస్తున్న పంటల నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఏ పంటలు వేస్తున్నారు, ఎన్ని ఎకరాల్లో వేస్తున్నారు అనే వివరాలు తెలుసుకోడానికి ప్రతి సీజన్‌కు వ్యవసాయ విస్తరణ అధికారులు పంటల నమోదు చేయాలన్నారు. ఒకచోట కూర్చొని అంచనాలతో పంటల నమోదు చేయవద్దన్నారు. ప్రతి పొలం వద్దకు వెళ్లి రైతులతో మాట్లాడి నమోదు చేయాలన్నారు. క్రాప్ బుకింగ్ సమయంలోనే రైతు బీమ చేయించాడా లేదా అని తెలుసుకొని, ప్రతి రైతుకూ బీమా చేయించాలని సూచించారు. ఏ ఒక్క రైతు మా వ్యవసాయ విస్తీర్ణాధికరి ఎవరో తెలియదు, పంటల నమోదుకు తమను సంప్రదించలేదని తెలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

అనంతరం వారు కంచిరావుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. పాఠశాలలో ఒకే బాత్రూం ఉండడంతో విద్యార్థులు మూత్ర విసర్జనకు రోడ్డుదాటి వెళ్లాల్సి వస్తోందని ప్రధానోపాధ్యాయుడు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. మన ఊరు మన బడి కింద మంజూరైనా పూర్తిస్థాయిలో పనులు జరగలేదని వివరించారు. స్పందించిన కలెక్టర్ మరుగుదొడ్లు నిర్మించేందుకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డీఈని ఆదేశించారు. విద్యార్థులతో ముచ్చటించి కలెక్టర్ ఉన్నత లక్ష్యంతో చదువుకొని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం గ్రామంలోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో కొనసాగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. పనుల్లో నాణ్యత లేదని, పనులు పూర్తి కాకుండానే పూర్తి అయినట్లు తప్పుడు నివేదిక ఇవ్వడంపై ఇంజనీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరగా పనులు పూర్తి చేయాలని, పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ శ్రీరంగాపూర్ రంగనాయక స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శ్రీదేవి, భూదేవి, రంగనాయకస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ రాజేంద్ర ప్రసాద్ ఆలయ విశేషాలను కలెక్టర్‌కు వివరించి ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరచాలని కలెక్టర్‌ను కోరారు.

అనంతరం శ్రీరాంగాపూర్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారిని ఆదేశించారు. శ్రీరంగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఉన్న గర్భిణులు, బాలింతలు, ఆశ వర్కర్లతో మాట్లాడారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు ఇంటి వద్దకు వచ్చి వైద్యపరంగా సూచనలు సలహాలు ఇస్తున్నారా అని గర్భిణులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తల్లిపాల ప్రాముఖ్యత గురించి బాలింతలకు వివరించారు. అనంతరం ఆసుపత్రి సమస్యలపై వైద్యులతో చర్చించి ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. కలెక్టర్ వెంట వ్యవసాయ శాఖ ఏడీఏ శ్రీనివాస్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖఅధికారి జయచంద్రమోహన్, డాక్టర్ సాయినాథ్, ప్రోగ్రాం ఆఫీసర్ డా. పరిమళ, పెబ్బేరు తహసీల్దార్ శ్రీలక్ష్మి, ఎంపీడీఓ రవీందర్, డీఈ శ్రీనివాస్, ఏఈ రమేష్ నాయుడు, మండల వ్యవసాయాధికారి చంద్రమౌళి, ఏఈఓలు పాల్గొన్నారు.

అర్హత గల ప్రతి రైతుతో బీమా చేయించాలి



వనపర్తి : అర్హత ఉన్న ప్రతి రైతుకు రైతు బీమా చేయించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ తన ఛాంబర్ లో వ్యవసాయ శాఖ అధికారులతో క్రాప్ బుకింగ్, రైతు బీమాపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రాప్ బుకింగ్ ఆఫీసులో కూర్చొనో లేదా గ్రామాల్లో ఒక చోట కూర్చొని చేయవద్దని, ఖచ్చితంగా క్షేత్రస్థాయిలో రైతుతో మాట్లాడి వారి పాస్ బుక్ ఆధారంగా క్రాప్ బుకింగ్ చేయాలని సూచించారు. ఎక్కడో ఓ చోట కూర్చొని క్రాప్ బుకింగ్ చేసినా , రైతులు తమ వద్దకు రాలేదని ఒక్క ఫిర్యాదు వచ్చినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. క్రాప్ బుకింగ్ పకడ్బందీగా ఉంటేనే ఎరువులు సరఫరా, పంట కొనుగోలులో సమస్య లేకుండా చేసుకోవచ్చన్నారు. అలాగే అర్హత ఉన్న ప్రతి రైతుకు బీమా చేయించాలని, బీమా చేయని రైతులకు నోటీసులు పంపాలని జిల్లాలో వంద శాతం రైతు బీమా చేసి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో మండలాల వారీగా ఎరువుల నిల్వలపై ఆరా తీశారు. ఎక్కడైనా తక్కువగా ఉంటే వెంటనే ఇండెంట్ పెట్టాలని సూచించారు. రుణమాఫీ అందని ఫిర్యాదు దారుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. బ్యాంకు అకౌంట్ నెంబరులో సున్న రాయని ఖాతాలు, బ్యాంక్ అకౌంట్ పేరులో ఉన్న చిన్న మార్పు వంటి సమస్యలను త్వరగ పరిష్కరించేందుకు కృషిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి సుధాకర్ రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిషోర్, ఏడీఏ శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



పెబ్బేరులో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-పెబ్బేరు

అసెంబ్లీలో ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కించపరిచేలా మాట్లాడడాన్ని నిరసిస్తూ గురువారం పెబ్బేరు పట్టణంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు దిలీప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి మాట్లాడుతూ మహిళా ఎమ్మెల్యేలపై ముఖ్యమంత్రి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. మహిళలను కించపరిచే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసం అని వారు అన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ అదినేత సోనియా గాంధీ కూడా మహిళనే కదా అని ప్రశ్నించారు. సీఎం సబితా ఇంద్రా రెడ్డి, సునీత లక్ష్మారెడ్డికి క్షమాపణలు చెప్పాలన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కర్రే స్వామి, కౌన్సిలర్లు ఎల్లారెడ్డి, పార్వతీ మహేందర్ గౌడ్, మేకల సుమతీ ఎల్లయ్య, పద్మా వేణు, వనం రాములు, పెద్దింటి వెంకటేష్, మొగులయ్య, యాదగిరి, విశ్వరూపం, వేణు, రాజశేఖర్, వెంకటన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



అమరచింతలో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అమరచింతలో..

అమరచింత: అసెంబ్లీలో మహిళా శాసన సభ్యులపై సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడిన తీరును నిరసిస్తూ గురువారం అమరచింత మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఏ.నర్సింలు గౌడ్ మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన మహిళ శాసనసభ్యులను అగౌరవ పరుస్తూ సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడడం సరికాద న్నారు. అధికార దురహంకారంతో రేవంత్ రెడ్డి తప్పుల మీద తప్పులు చేస్తూ వాటిని కప్పిపుచ్చుకో వడానికే మహిళా శాసనసభ్యులను అసెంబ్లీలో కించ పరిచేలా మాట్లాడం సరికాదన్నారు. ఎన్ని కల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చిన్న బాలరాజు, నాయకులు అబ్రహం, ఎండి షంషేర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : కలెక్టర్

నవతెలంగాణ- వనపర్తి రూరల్

స్వచ్ఛదనం పచ్చదనం ప్రత్యేక కార్యక్రమాన్ని ఈనెల 5 నుంచి 9 వరకు ఐదు రోజులపాటు మున్సి పాలిటీ, గ్రామపంచాయతీలో నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్లు జిల్లా అధికారులతోకార్యక్రమం అమలుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ వనపర్తి జిల్లాలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలన్నారు. అన్ని గ్రామాల, మున్సిపాలిటీలలో పారిశుధ్య పనులు చేపట్టాలని, తాగునీరు కలుషితం కాకుండా చూడాలని , దోమల నివారణకు ప్రత్యేక కార్యచరణ రూపొందించుకోవాలని, వనం మహోత్సవంలో భాగంగా స్థలం దొరికిన ప్రతిచోట మొక్కలు నాటాలని, ప్రతి ఇంటికి పండ్లు, పూల మొక్కలు ఇచ్చి వాటిని నాటించాలని సూచించారు. ప్రతి గ్రామపంచాయతీ, మున్సిపాలిటీలో కమిటీలను ఏర్పాటు చేసి ప్రత్యేక అధికారులను నియమించి రోజువారిగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతిరోజు ప్రతి జీపి మున్సిపల్ వార్డులో పంచాయతీ సెక్రటరీ, మల్టీ లెవెల్ వర్కర్స్, ఉద్యోగులు, యువత ,ప్రజా ప్రతినిధులు స్వచ్ఛంద సంస్థలతో, కలసి ర్యాలీ నిర్వహించాలని ఆయన అన్నారు, ప్రతి ఇంటి నుండి పకడ్బందీగా చెత్త సేకరణ సేకరించిన చెత్తను సిగ్రిగేశన్ చేసి తడి పొడి చెత్త వేరుచేసి సేంద్రియ ఎరువు తయారు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు, రోడ్లపై గుంతలు పూడ్చివేత ,కుక్కల నియంత్రణకు శస్త్ర చికిత్సలు చేయించడం, సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను అరికట్టడం వంటి చర్యలు ఈ ఐదు రోజులు నిర్వహించాలని ఆయన అన్నారు 300 గజాలు ఆపైన ఇల్లు నిర్మించుకున్న ఇంట్లో ఇంకుడు గుంత కచ్చితంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని చెత్త బయటపడేసే వారిపై జరిమానా విధించడం వంటివి జరగాలని ఆయన అన్నారు పాఠశాలల్లో పరిసరాల పరిశుభ్రత వనమోత్సవం ఆరోగ్యం వం టి అంశాలపై చిత్రలేఖనం వ్యాసరచన పోటీలు నిర్వహించాలని బాగా చేసిన వారికి బహుమతులు ఇవ్వాలని ఆయన అన్నారు, ఈ కార్యక్రమం పకడిబందీగా నిర్వహించేందుకు గ్రామాల్లో ,మున్సిపాలిటీలో, టాంటం వేయించి ప్రజలను భాగస్వామ్యం చేయాలని ఆయన సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మెడిసిన్ విద్యార్థినికి మాజీ మంత్రి సన్మానం

నవతెలంగాణ -వనపర్తి రూరల్

నీట్‌లో 544 మార్కులు సాధించి మెడిసిన్ లో సీటు సాధించిన అప్పయ్యపల్లి గ్రామానికి చెందిన మాధవరావు ,సుధా జ్యోతి దంపతుల కూతురు ప్రణతి సిందేను గురువారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు నరసింహారెడ్డి ,ఎండి మునీరుద్దీన్ మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ , నందిమల్ల అశోక్, ప్రేమ్ నాథ్‌రెడ్డి, హేమంత్, సూర్యవంశం గిరి, జో హెడ్, చిట్యాల రాము, మంద రాము, రామస్వామి , నాగవరం రవి, తోట శీను, వజ్రాల రమేష్ తదితరులు ఉన్నారు.

సుప్రీంకోర్టు తీర్పుపై ఎమ్మార్పీఎస్ సంబురాలు



నవతెలంగాణ-అమరచింత

ఎస్సీ వర్గీకరణ బిల్లుపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై ఎమ్మార్పీఎస్ నాయకులు గురువారం అమరచింత మండల కేంద్రంలో పాత బస్టాండ్ ఆవ రణలో బాణాసంచాలు కాలుస్తూ స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కే.విజయ మాట్లాడుతూ మాదిగల 30 ఏండ్ల కల సకారమైందని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై హర్షం వ్యక్తం చేశారు. గత 30 ఏళ్లుగా ఎస్సీలను ఏబిసిడి వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర, రాష్ట్రాల్లో చేసిన ఆందోళనలు, ధర్నాలు, రాస్తారోకోలా ఫలితంగానే సుప్రీంకోర్టు బెంచ్ ఎస్సీ వర్గీకరణ చేయాలని తీర్పు ఇచ్చిందన్నారు. అందుకు హర్షం వ్యక్తం చేస్తూ సంబురాలు జరుపుకొంటున్నామని ఆయన తెలిపారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో పెట్టి చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఎస్సీ వర్గీకరణకు సహకరించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి, రాష్ట్ర ముఖ్య మంత్రికి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చంద్రన్, డిసి. రాజశేఖర్, ధర్మపురం కురుమన్న, శివన్న, గోపాల్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వాటర్ వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలి

- యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు



సమావేశంలో మాట్లాడుతున్న పుట్టా ఆంజనేయులు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

మున్సిపల్ వాటర్ వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ మరియు ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో వాటర్ వర్కర్స్ కమిటీ జనరల్ బాడీ సమావేశం నరేష్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కార్మికులకు నష్టం వాటిల్లే విధంగా కొత్త రూల్స్ తీసుకొస్తుందన్నారు. అందుకు నిరసనగా ఈ నెల 19న చలో సీడీఎంఏ కార్యక్రమం నిర్వహిస్తున్నామని కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా రూ.26 వేలకు పెంచాలని, సంవత్సరాల తరబడి పనిచేస్తున్న కార్మికులను రెగ్యూలర్ చేయాలని, వాటర్ వర్కర్స్‌కు వారాంతపు సెలవులు ఇవ్వాలని, ఎనిమిది గంటల పని చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన కార్మికులకు రూ.25 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలని ఆయన కోరారు, జీవో నెంబర్ 103 7 రద్దు చేయాలని జీవో నెంబర్ 60- 63 కేటగిరీల జీతాలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ మాదిరిగానే 24500 తెలంగాణలో కూడా ఇవ్వాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎం.చంద్రయ్య, వాటర్ వర్కర్స్ కార్యదర్శి శాంతయ్య , కోశాధికారి సురేందర్ , నాయకులు పరమేశ్వర్, మూర్తి ,వసంత్, గోవిందు, ఎస్.కృష్ణయ్య సాగర్, జయరాజు ,రమేష్, రాము, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గుంతను పూడ్చండి

నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని తొమ్మిదవ వార్డు లక్ష్మినర్సింహ కాలనీ ముఖద్వారం వద్ద ఏర్పడ్డ గుంతను పూడ్చాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ. జబ్బార్ ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ సభ్యుడు గంధం నాగరాజు, కాలనీవాసులు గురువారం ఒకప్రకటనలో మున్సిపల్ అధికారునలు కోరారు. లక్ష్మినర్సింహ కాలనీ ముఖద్వారం వద్ద పెబ్బేరు రోడ్డులో మున్సిపాలిటీ వారు నీరు పోయేందుకు మట్టిని తవ్వి వదిలేశారని ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు అక్కడ గుంతగా ఏర్పడడంతో వాహనదారులు, వృద్ధులు కిందపడి గాయాల పాలవుతున్నారన్నారు. మున్సిపల్ కమిషనర్, ఏఈలు వెంటనే స్పందించి కంకర మట్టి వేసి గుంతను పూడ్చాలని వారు కోరారు.

ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలి

నవతెలంగాణ-అమరచింత

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి కె.రాజన్న మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తక్షణమే ప్రజలకు ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంల పదేళ్లుగా నిరుపేదలకు రేషన్ కార్డులు ఇవ్వకుండా జాప్యం సిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డు లేని వారందరిని గుర్తించి వెంటనే రేషన్ కార్డులను ఇచ్చి ఆదుకోవాలని ఆయన కోరారు. 60 ఏళ్ల దాటిన భవన నిర్మాణ కార్మికులకు పదివేల పింఛన్ ఇవ్వాలని, నిరుద్యోగ ఖాళీలపై శ్వేత పత్రం ప్రకటించి జాబు క్యాలెండర్ను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ షేక్ చాంద్ పాషా కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు సిరాజు, పట్టణ కార్యదర్శి సామెల్, మండల నాయకులు కురుమన్న, అంజి, భక్తరాజ్, మురళి, ఏసన్న, మహమూద్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శుక్రవారం | ఆగస్టు 02, 2024 | www.navatelangana.com

మధ్యాహ్నం భోజనం అందక విద్యార్థుల తిప్పలు



నవతెలంగాణ-పెంట్లవెల్లి

మండలంలోని ఏంగంపల్లి తాండ, మాదస్వామి నగర్‌లోని ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కరువైంది. గత కొన్ని రోజులుగా పాఠశాలలలో విద్యార్థులకు భోజనం అందకపోవడంతో విద్యా ర్థులు తమ ఇంటి నుంచి భోజనాన్ని తెచ్చుకొని తింటున్నారు. ప్రభుత్వాలు ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తప్పనిసరి ఎన్ని కార్యక్ర మాలను చేపట్టిన ఇక్కడ మాత్రం విద్యార్థులు భోజనం కోసం గోస తీస్తున్నారు. గత ప్రభుత్వాలు ప్రతి పేద విద్యార్థి చదువుకోవాలని ప్రతి ఒక్కరికి మధ్యాహ్న భోజనం అందాలని కార్యక్రమం చేపట్టిన నేడు ప్రభుత్వ పాఠశాలలో కనుమరుగ వుతుంది. ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని విద్యార్థులు, తల్లిదండ్రు లు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విద్యార్థులకు తప్పనిసరిగా మధ్యాహ్న భోజనం అందేలా చూడాలి.

నూతన ఎంపీఓగా బి.దేవేందర్

- అదనంగా ఎంపీడీవో బాధ్యతలు



నవతెలంగాణ-పెంట్లవెల్లి

నూతన ఎంపీఓగా బాధ్యతలు చేపట్టిన దేవేందర్‌కు స్వాగతం పలుకుతూ ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది శాలువా కప్పి సన్మానించారు. అనంతరం దేవేందర్ మాట్లాడుతూ ఎంపీఓనే కాక అదనంగా ఎంపీడీవో బాధ్యతలను కూడా చేపడు తున్నానని, మండల అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ ముందుంటానన్నారు. మండ లంలో ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తేవాలని సమస్యల పరిష్కారా నికి ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని తెలిపారు. గతంలో కల్వకుర్తిలో పనిచేశానని సాధారణ బదిలీలో భాగంగా పెంట్లవెల్లికి వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు శ్రవణ్ కుమార్, శ్రవణ్ రెడ్డి, దామోదర్, సాయి కృష్ణ, ఏపీవో మోహన్ కృష్ణ పాల్గొన్నారు.

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిగా స్వరాజ్య లక్ష్మి



నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిగా స్వరాజ్య లక్ష్మి పదవీ బాధ్యతలు తీసుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.సంతోష్ కుమార్‌ని కలిసి పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకం గా కలిసి రిపోర్ట్ చేశారు.

ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి



నవతెలంగాణ-అచ్చంపేట

నవంబర్‌లో జరిగే జాతీయ సర్వే లో విద్యార్థులను ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఐనోలు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు బాలస్వామి కోరారు. మండల పరిధిలోని నడింపల్లి ఉన్నత పాఠశాలలో రెండువ రోజు కాంప్లెక్స్ ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడా రు. విద్యార్థులను నిరంతరం కనీస సామర్థ్యాల సాధనకై కృషి చేస్తూ ఉండాల న్నారు. విద్యార్థులకు ప్రేరణ కలిగించే విధంగా అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో సబ్జెక్టు ఆర్పీలు కృష్ణ, గోపాల్, చెన్నకేశవులు, శేఖర్, గోవర్ధన్, సిఆర్పిలు స్వాతి, హనుమంతు, పత్య, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి కల నెరవేర్చుకుందాం : ఎమ్మెల్యే



నవతెలంగాణ - బల్మూరు

నియోజకవర్గంలో ఎక్కడ తాగునీటి సాగునీటి సమస్య లేకుం డా ఎంతో కాలంగా ఎదురుచూస్తు న్న సాగునీటి ఇక్కడ నెరవేర్చుకుం దామని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. గురువారం మండల పరిధిలోని గమం వద్ద కేఎల్ఐ ద్వారా వస్తున్న కృష్ణమ్మ సాగునీటికి మంగళ హారతితో పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బల్మూర్ మండలం గట్టు తుమన్ గేట్ దగ్గర ఉన్నటువంటి కేఎల్ఐ కాల్వ కృష్ణమ్మ నీటికి, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కాల్వ ద్వారా వస్తున్న కృష్ణానది సాగునీటికి మండల ప్రజలు ఎంతో ఆనందంతో ఉన్నారన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో ఎక్కడ సాగునీటి సమస్య లేకుం డా అందుకు తగిన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి, ఎంపీపీ వేనేపల్లి అరుణ, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాలలో అధికారులు పర్యటించాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ-కందనూలు

పేరుకు మాత్రమే స్పెషల్ ఆఫీసర్లుగా అధికారులు ఉన్నార ని ఏ ఒక్క గ్రామాన్ని కూడా అధికారులు పర్యటించడం లేదని కనీస సమస్యలు కూడా పరిష్క రించడం లేదని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జి.అశోక్ అన్నారు. గురువారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలోని సూపరిండెంట్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో సర్పంచ్‌లు లేక గ్రామాన్ని పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. స్పెషల్ ఆఫీసర్లు ఎవరు కూడా గ్రామాలకి వెళ్లడం లేదన్నారు. వర్షాకాలం కావడంతో గ్రామాలలో అంటూ వ్యాధులు విస్తరిస్తున్నాయన్నారు. కనీసం బ్లీచింగ్ పౌడర్ లాంటిది కూడా రోడ్లపై చల్లడం లేదన్నారు. గ్రామంలో విద్యుత్తు, మంచినీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో అనేక పాత ఇండ్లు ఉన్నాయని, అవి ఎప్పుడు కూలిపోయే పరిస్థితి ఉందో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, అటువంటి వారిని గుర్తించి వెంటనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని కోరారు. కార్యక్ర మంలో సీపీఐ(ఎం) నాయకులు వెంకటేష్, సురేష్, సుల్తాన్ పాల్గొన్నారు.



తెలకపల్లి : మండలంలోని వివిధ గ్రామాల్లో నెలకొన్న అనేక సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని సీపీఐ(ఎం) మండల కార్య దర్శి నందిపేట భాస్కర్ అన్నారు. గురువారం గ్రామాలలో మౌలిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ పాండు నాయక్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మండలంలోని తెలకపల్లి, పెద్దూరు, బొప్పల్లి, గడ్డంపల్లి, కారువంగ తదితర గ్రామాల్లో ప్రజా సమస్యల యాత్ర ద్వారా సర్వే నిర్వహించి వివిధ గ్రామాల్లో అనేక సమస్యలు గుర్తించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు కాశన్న, సభ్యులు చిన్నరాయుడు పాల్గొన్నారు.

కల్వకుర్తి : మున్సిపాలిటీ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు లేకపోవడం వల్ల కాలనీవాసులు అనేక ఇబ్బం దులు పడుతున్నారని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఆంజనేయులు అన్నారు. స్థానిక నాయకులతో కలిసి గురువారం కాలనీలో పర్యటించారు. కాలనీవాసులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. కాలనీలో నెలకున్న సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి, కేబీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరుశురాములు, మాజీ ఎంపీటీసీ ఈశ్వరయ్య, మహమ్మద్ మాలిక్ తదితరులు ఉన్నారు.

మానవత్వం చాటుకున్న మాజీ ఎంపీపీ

నవతెలంగాణ-కోడేరు

అఖిలేష్ తండ్రి నరసింహ మహబూబ్‌నగర్ జిల్లా రేచింతల గ్రామవాసి ఇతనికి ఆరోగ్యం క్షీణించి తల్లిదండ్రులు లేనందున పట్టించుకునే నాధుడు లేక దీనస్థితిలో ఉన్నారు. అఖిలేష్ కోడేరు గ్రామం వట్టేల భాస్కర్‌కు బంధువు కావ డంతో పోడేండ్ల సురేష్ ద్వారా మండల మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ నాయకులు కొత్తా రామ్మోహన్ రావు దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకె ళ్లారు. స్పందించిన మంత్రి హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి రెఫర్ చేయించారు. అతనికి మెరుగైన చికిత్స అందించాలని సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.లక్ష 50వేలు నిమ్స్ ఆస్పత్రికి మంజూరు చేయించారు. అఖిలేష్, అతని బంధువులు మంత్రికి, కొత్తా రామ్మోహన్ రావుకి, పోడెండ్ల సురేష్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

సుప్రీంకోర్టు తీర్పు పట్ల హర్షం

కోడేరు : సుప్రీంకోర్టు మాదిగల వర్గీకరణ పట్ల ఇచ్చిన తీర్పు ఎంతో హర్షించదగ్గ విషయమని మాజీ ఎంఎస్ఎఫ్ సీనియర్ నాయకుడు బీఆర్ఎస్ దళిత నాయ కుడు యాపచెట్టు లాలు హర్ష వ్యక్తం చేశారు. గత 30ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ పట్ల చేసిన పోరాటానికి ఫలితం నేడు దక్కిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మన్ననూరు చెంచులకు శ్రీశైలంలో ఉపాధి కల్పించాలి : ఎమ్మెల్యే

- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో జలహారతిలో అచ్చంపేట ఎమ్మెల్యే



నవతెలంగాణ-అచ్చంపేట

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం శ్రీశైలం ప్రాజెక్టు వద్ద జల హారతి కార్యక్రమం నిర్వహించారు. అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆయనతో కలిసి పాల్గొన్నారు. అమ్రాబాద్ అటవీ ప్రాంతంలో నివాసం ఉంటున్న చెంచులకు శ్రీశైల దేవస్థానం పరిసరాలలో ఉపాధి అవకాశం కల్పించాలని, దేవస్థానం కమిటీతో అచ్చంపేట నియోజకవర్గానికి చెందిన వ్యక్తులకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. శ్రీశైలంలో తెలంగాణ అతిథి గృహ నివాసానికి స్థలం కేటాయించాలని, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య అంతర్‌రాష్ట్ర వంతెన మాచర్ల నుండి మద్దిమడుగు దేవస్థానం వరకు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి చొరవ తీసుకోవాలని చంద్రబాబుకు ఎమ్మెల్యే వంశీకృష్ణ విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే మెమోరాండం ఇచ్చారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- కలెక్టర్ బాదావత్ సంతోష్
- పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి
- నాణ్యమైన విద్య అందించాలి



నవతెలంగాణ-కొల్లాపూర్

విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందిం చాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం కొల్లాపూర్ మండలంలోని సింగోటం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో కొనసాగుతున్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా రిజిష్టర్లలను పరిశీలించి, విద్యార్థులు, ఉపాధ్యా యుల హాజరు శాతాన్ని పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యా యుడిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంట గదిని పరిశీలిస్తూ సరుకులు, వండే విధానాన్ని గమనించారు. భోజనం నాణ్యతపై దృష్టి పెట్టాలని వంట నిర్వాహకులకు సూచించారు. మధ్యాహ్నం భోజనం బిల్లులు కూడా సకాలం లో అందుతాయని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని రుచికరంగా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ మధ్యాహ్న భోజనాన్ని అందించాలని కలెక్టర్ సూచించారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న 97మంది విద్యార్థుల ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలని హెచ్ఎంకు సూచించారు. పదిలో పదికి పది వచ్చేలా విద్యార్థులకు మంచి బోధన అందించాలని, విద్యా ర్థుల సంఖ్యను పెంచాలని సూచించారు.అనంతరం కలెక్టర్, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని చేశారు. అనంతరం కలెక్టర్ సింగోటం గ్రామాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్వయంభు లక్ష్మీనరసింహ స్వామి వారిని



దర్శించుకున్నారు. అర్చకులు కలెక్టర్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం చుట్టూ కలెక్టర్ ప్రదక్షిణలు చేశారు. అనంతరం కలెక్టర్ సింగోటం చెరువును పరిశీలించారు. చెరువులో ఉన్న నీటి నిలువ సామర్థ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. చెరువు ద్వారా ఎన్ని గ్రామాలకు సాగునీరు అందుతుందని అధికారులతో అడిగి తెలుసుకున్నారు. చెరువు కింద ఎంత ఆయకట్టుకు సాగునీరు అందిస్తున్నారని, చెరువు కింద ఉన్న రైతులకు రెండు పంటలకు కావలసిన సాగునీటి లభ్యత గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. తరువాత అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి కేంద్రంలో విద్యార్థులకు అందించే బాలామృతం, గుడ్లను పరిశీలించారు. గుడ్ల నాణ్యతను పరిశీలించి తీసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రం లో చిన్నారులకు ఆటపాటలతో బోధన సాగించాలన్నారు. ప్రతిరోజు తప్పనిసరిగా చిన్నారులు అంగన్వాడీకి హాజరయ్యే లా చూడాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం తదితరాం శాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అంగన్వాడీ ప్రాంగణంలో కిచెన్ గార్డెను ఏర్పాటు చేయాలన్నారు. పల్లె దవాఖాన సిబ్బందితో కలెక్టర్ మాట్లాడుతూ ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు గ్రామాల్లో ప్రజల ఆరోగ్య అంశాలపై ప్రత్యేకం గా దృష్టి సారించాలన్నారు. ఈ నెలలో ఆశ వర్కర్లు ఎంత మంది పల్లెదవ ఖానాలో విధులు నిర్వహిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట కొల్లాపూర్ ఆర్డీవో నాగరాజ్, కొల్లాపూర్ తహసిల్దార్ విష్ణువర్ధన్, ఎంపీడీవో మనోహర్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు శోభారాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవింద్ గౌడ్, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ విష్ణు ఉన్నారు.

కేఎల్ఐ పనులు వేగవంతం చేయాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-అచ్చంపేట

నత్తనడకన జరుగుతున్న కేఎల్ఐ పనులను వేగవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ దేశ నాయక్, మండల కార్యదర్శి ఎస్.మల్లేష్ డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ(ఎం) అచ్చంపేట మండల కమిటీ ఆధ్వర్యంలో పులిజాల దగ్గర జరుగుతున్న కేఎల్ఐ పనులను సందర్శిం చారు. అక్కడ జరుగుతున్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పనులు నత్తనడకన జరుగుతున్నాయి. వేగవంతం చేయాలన్నారు. కేఎల్ఐ కాల్వ కింద భూములు కోల్పోయిన రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్ట పరిహారం ఎకరాకు 30 లక్షలు చెల్లించాలన్నారు. పులిజాల దగ్గర ఉన్న కేఎల్ఐ కాలువను నడింపల్లి చెరువులోకి మళ్లించాలని, చెరువును రిజర్వాయర్‌గా ఏర్పాటు చేస్తే ఆ ప్రాంతమంతా రైతులకు సస్యశ్యామలంగా ఉంటుందన్నారు. సిద్దాపూర్ వరకు కాలువ మరమ్మతులు పూర్తిచేసి అచ్చంపేట మండలంలో ఉన్న రైతులందరూ పంటలు పండించుకుని ఆనందంగా ఉంటారన్నారు. త్వరగా పనులను పూర్తి చేయాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ చొరవ తీసుకొని, పనులను వేగవంతం చేయాలన్నారు. ఎమ్మెల్యే చెరువుతో కాలువ కింద భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం కూడా చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధం సైదులు, రైతులు చింతపల్లి వెంకటయ్య, పి.శివ, తిరుపతయ్య, గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాల సాంస్కృతిని కొనసాగిద్దాం : ఐసీడీఎస్ సూపర్వైజర్



నవతెలంగాణ - బల్మూరు

తల్లిపాల సాంస్కృతిని కొనసాగిద్దామని ఐసీడీ ఎస్ సూపర్వైజర్ నిర్మల అన్నారు. తల్లిపాల వారోత్స వాలలో భాగంగా గురువారం మండల పరిధిలోని రామాజీపల్లిలో వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆగస్టు 1 నుండి 7 వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తా మని తెలిపారు. తల్లిపాల ప్రాముఖ్యతను ప్రతి తల్లిదండ్రులు గమనించాలని తల్లిపాల సంస్కృతిని కొనసాగించాలన్నారు. తల్లి పాలతోనే బిడ్డకు సరైన పోషక పదార్థాలు లభించి ఆరోగ్యంగా ఉంటుందని, భవిష్యత్తులో కూడా శిశువు ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడతాయని, పెరిగి పెద్దయ్యాక కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వైద్య పరంగా కూడా వైద్యులు ఈ విషయాన్ని ధ్రువీకరిస్తున్నారని



గుర్తు చేశారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తూ గ్రామంలో ఊరే గింపు నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు బాలకిష్టమ్మ, లక్ష్మమ్మ గ్రామస్తులున్నారు.

వంగూరు : ప్రతి గర్భిణీకి బాలింతలకు చిన్న పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించి ఆరోగ్యపరంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో విజయభాస్కర్ సూచించారు. మండల కేంద్రంతో పాటు రంగాపూర్‌లో ఏర్పాటు చేసిన తల్లిపాల వారో త్సవాల్లో భాగంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శృతి ఐసీడీఎస్, దేవమ్మ, శ్రీమతమ్మ, లక్ష్మమ్మ అరుణ, వెంకటమ్మ ఉమారాణి, నిర్మల, అలివేల, లక్ష్మమ్మ రమణమ్మ, ఆయాలు గర్భిణీలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల రాస్తారోకో



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

మహిళ ఎమ్మెల్యేల పట్ల సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రవర్తించిన తీరుకు నిరసనగా కల్వకుర్తి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు గురువారం రాస్తారోకో నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ సత్యం, వైస్ చైర్మన్ షాహిద్, మాజీ వైస్ ఎంపీపీ కొండూరు గోవర్ధన్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు మహబూబ్‌నగర్-కోదాడ ప్రధాన రహదారిపై బైఠాయించి సీఎం రేవంత్ రెడ్డితో పాటు భట్టి విక్రమార్కకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రధాన రహదారిపై సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసేందుకు ప్రయత్నించగా ఎస్సై మాధవ రెడ్డి అడ్డుకున్నారు. రోడ్డుపై దాదాపు 20 నిమిషాల సేపు బైఠాయించిన నాయకు లు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసిన అనంతరం వైఆర్ఎం కాంప్లెక్స్ ఎదురుగా సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ధర్నాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలకపల్లి : అసెంబ్లీలో బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిల పట్ల బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలకు నిరస నగా గురువారం బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి పిలుపు మేరకు మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో నిరసన తెలుపుతూ ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం చేసేందుకు ప్రయత్నించడంతో ఎస్సై బి.నరేష్, పోలీస్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకోగా అలాగే దహనం చేయడంతో బీఆర్ఎస్ నాయకులు పోలీసులు అరెస్టు చేసి పోలీస్



స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు బొమ్మసాని నర్సింహా, భాషమోని రాములు, సుందర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, గుజ్జ మాధవ రెడ్డి, కోట్ల శ్రీనివాసులు, లక్ష్మమ్మ, రమేష్, గౌస్ మొయినొద్దీన్, పట్టణ అధ్యక్షులు భాష మోని సత్యం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై సీఎం రేవంత్ రెడ్డి నీచమైన వ్యాఖ్యలకు నిరసనగా మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్, మాజీ ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి, నాయకులు వేణుగోపాల్ గౌడ్, స్వామి, జైపాల్ రెడ్డి, కొత్త వెంకటేష్, హుసేని అయూబ్ ఖాన్, మోహనచారి, తారాసింగ్, రజాక్, కిల్లే మల్లయ్య, ప్రశాంత్, లక్ష్మణ్ వున్నారు.



పది కావోస్తున్న తెరుసుకోని పల్లె దవాఖాన

- ఆర్ఎంపీలను ఆశ్రయిస్తున్న రోగులు,
- అధికారుల పర్యవేక్షణ శూన్యం

నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం వెల్టూరు గ్రామంలో గత కొన్ని నెలల కింద పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందుబాటులో ఉండాలని గత ప్రభుత్వం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పల్లె దావకానాలను ఏర్పాటు చేశారు. రోగాలు వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో నవతెలంగాణ గురువారం పల్లె దవాఖా న సందర్శించగా వైద్యులు అందుబాటులో లేక ముఖ్యంగా పేద ప్రజలు రోగాల బారిన పడి అవస్థ లు ఎదుర్కొంటూ నిరాశ చెంది ఆర్ఎంపీ డాక్టర్లను ఆశ్రయించి పైసలు చెల్లించి అప్పుల పాలవుతున్నారు . ఇదే ఆసరాగా చేసుకుని ఆర్ఎంపీ డాక్టర్లు మూడు పువ్వులు ఆరు కాయలుగా ఇష్ట రీతిలో వైద్యం నిర్వ



హించి రోగుల నుంచి డబ్బులు కాజేస్తున్నారు. గ్రామాల్లో నివసించే పేద ప్రజలకు వైద్యం అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు వాపోతు న్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో గ్రామాల్లో ఆర్ఎంపీ డాక్టర్లు వైద్యం చేయకూడదని ఒకపక్క మెడికల్ డీఎంహెచ్‌ఓ, ప్రభుత్వ వైద్య అధికారులు ఆదేశాలు జారీ చేశారు. గ్రామాల్లో నివసించే పేద ప్రజలకు ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు, పాలకులు చొరవ తీసుకొని పేద ప్రజల కొరకు పల్లె దవాఖానలో వైద్యులు సమయపాలన పాటించి అందుబాటులో ఉండే విధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

సమయపాలనన పాటించకుంటే చర్యలు..



పల్లె దవాఖానలో ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్ఎం, హెల్త్ అసిస్టెంట్, ఆశా వర్కర్లు ఉదయం 9గంట ల నుండి సాయంత్రం 4గంటల వరకు విధులలో ఉండాలి. ఇప్పుడున్న వ్యాధుల పట్ల గ్రామాలను సందర్శించడానికి, ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియ కొరకు గ్రామాలకు వెళ్తుంటారు. ఒకరు సెలవుల్లో ఉన్నారు. దావఖానలో ఆశా వర్క ర్లు ఉండాలి. ఆదేశాలిస్తం. విధుల పట్ల సమయ పాలన పాటించకుండా నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటాం.

– బిక్కులాల్ నాయక్, మండల వైద్యాధికారి

విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నాం

- జిల్లా ఎస్ఈ లీలావతి

నవతెలంగాణ-కల్వకుర్తి

జిల్లా వ్యాప్తంగా విద్యుత్ వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని జిల్లా ఎస్ఈ లీలావతి అన్నారు. కల్వ కుర్తి మున్సిపాలిటీ పరిధిలోని హరిహర టౌన్షిప్‌లో స్థానిక ఏఈ శ్రీనివాస్ నాయక్, సిబ్బందితో కలిసి గురువారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో మాట్లాడి విద్యుత్ సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కాలనీవాసులు మెరుగైన విద్యుత్ అందిస్తున్నారని ఎప్పుడైనా సరఫరాలో సమస్య వస్తే సిబ్బంది వెంట నే స్పందించి సరఫరా పునరుద్ధరిస్తున్నారని స్థానికు లు తెలిపారు. ప్రస్తుతం మాకు ఎలాంటి విద్యుత్ సమస్య లేదని గతంలో కంటే ప్రస్తుతం సరఫరా మరింత మెరుగైందని వారు చెప్పారు. అర్ధరాత్రి సమస్య వచ్చిన సిబ్బంది వెంటనే స్పందించి సమస్య ను పరిష్కరిస్తున్నారని తెలిపారు. అనంతరం ఎస్ఈ మాట్లాడుతూ ఎక్కడైనా సమస్య వచ్చినప్పుడు వాటి కి సంబంధించిన మెటీరియల్ లేకపోవడంతో కొంత ఆలస్యమవుతుందని, అయినప్పటికీ సమస్యను పరి ష్కరించేందుకు సిబ్బంది కృషి చేస్తున్నారన్నారు.



కాలనీలో పలు విద్యుత్ లైన్లు సక్రమంగా లేకపో వడంతో అప్పుడప్పు డు సమస్యలు వస్తున్నాయని అదనంగా స్తంభం పాతాలని స్థానికులు సూచించగా ఆమె స్పందించి ఇక్కడ మన దృష్టికి వచ్చిన సమస్య లను వెంటనే పరిష్కరించాలని స్థానిక ఏఈని ఆదేశించారు. అనంతరం కాలనీవాసులు ఆమెకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

అక్షర దండోరా పుస్తకావిష్కరణ



నవతెలంగాణ-కందనూలు

ఎస్సీ వర్గీకరణ న్యాయబద్ధమైన దిగా తెలుపుతూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన సందర్భంగా విజయోత్సవా లు జిల్లా కేంద్రంలో నిర్వహించి, మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ప్రము ఖ కవి సంపాదకులు డప్పుల రమేష్ ఆధ్వర్యంలో రచించిన 'అక్షర దండోరా' పుస్తకాన్ని ఉద్యమకారులు వంకేశ్వరం నిరంజన్ ఆవిష్కరించారు. 30ఏళ్ల ఎస్సీ వర్గీకరణ ఉద్యమం పరిణామాలు అనే అంశంపై వివిధ రచయితలు కవులు రాసినటువంటి పుస్తకాన్నీ ఉద్యమ కారులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గుడిపల్లి నిరంజన్, కోళ్ల శివ, గూటా విజయ్, వంకేశ్వరం లక్ష్మయ్య, లంకేశ్వరం మనెమ్మ, గుడిపల్లి రవి, కొంగరి జానయ్య, పృథ్వీరాజ్, రామచందర్, పరుశరా ములు, పోలే భాస్కర్, ఐతోలు లక్ష్మయ్య, గడ్డం విజయ్, మంతటి గోపి, నరేందర్, శ్రీనివాస్, వంకేశ్వరం శ్రీనివాసు, రామస్వామి పాల్గొన్నారు.

'భారత సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకం'

నవతెలంగాణ-తెలకపల్లి

మాదిగలకు అన్ని రంగాల్లో సహజ న్యాయం జరిగేలా గురువారం భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమైనదని ఎంపీపీ కొమ్ము మధు అన్నారు. ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధమే అని తీర్పురావటం దేశంలోని మాదిగ, మాదిగ ఉప కులాలు, నష్టపోతున్న అన్ని వర్గాల నిరుద్యోగులకు చారిత్రాత్మక విజయమన్నారు. సమాజంలోని అట్టడుగు వర్గాలైన మాదిగలకు ఈరోజు వచ్చిన చారిత్రాత్మక తీర్పు వల్ల రాబోవు రోజులలో మాదిగలకు సముచిత న్యాయం లభిస్తుందన్నారు. చట్టబద్ధత తీర్పు రావడానికి కృషిచేసిన అన్ని మాదిగ కుల సంఘ నాయకులకు, మద్దతు ఇచ్చి ప్రోత్సహించిన అన్ని రాజకీయ పక్షాల నాయకులకు, ఈ చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చిన సుప్రీం కోర్టు ప్రధాన, ఇతర న్యాయమూర్తులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

న్యాయం కోసం సెల్ టవరెక్కిన శివకాశి

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

తన అన్న కాశన్న హత్య కేసులో తనకు న్యాయం చేయాలని శివకాశి అనే



వ్యక్తి పోలీస్ స్టేషన్ దగ్గర ఉన్న బీఎస్ఎన్ఎల్ సెల్ ఎక్కాడు. గత సంవత్సరం ఆగస్టు 1న తన అన్న అయినా కాశన్నను అదే గ్రామానికి చెందిన కొందరు దుండగులు కిరాతకంగా గొడ్డలితో నరికి చంపిన నిందితులను నేటికీ అరెస్టు చేసి శిక్షించడం లేదని వదిన సునీతతో పాటు కుటుంబ సభ్యులు గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా చేశారు. ఈ ధర్నా దాదాపు గంటసేపు కావడం పరిమిషన్ లేకపోవడంతో ప్రయాణికులకు అంతరాయం కలుగుతుందని ధర్నా విరమించాలని పోలీసులు కోరగా న్యాయం జరగాలం టూ శివకాశి వదిన సునీతతో పాటు కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌కు ర్యాలీ గా వెళ్లారు. పోలీసులు వారి పేర్లు రాసుకుంటూ ఉండగా శివకాశి ఫోన్ వచ్చిం దని బయటికి వెళ్లి పోలీస్ స్టేషన్‌లో ఉన్న బీఎస్ఎన్ఎల్ టవర్ ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించీ హల్‌చల్ చేశాడు. ఎస్సై సతీష్, కుటుంబీకులు ఎంత చెప్పినా వినకపోవడంతో ఎస్సై కొల్లాపూర్ సీఐ మహేష్‌కు, ఉన్నతాధికారులకు విషయం తెలిపారు. సీఐ వెంటనే సంఘటన స్థానానికి వచ్చి తనకు, కుటుంబానికి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో టవర్ దిగి వచ్చాడు. అనం తరం సీఐ మాట్లాడుతూ ఈ హత్య విషయాన్ని మృతుని తమ్ముడు శివకాశి తమ తో అన్ని విషయాలు చెప్పాడని, కానీ కేసు కోర్టు పరిధిలో ఉందని మెజిస్ట్రేట్ ట్రైనింగ్‌లో ఉందన్న కేసు ఆలస్యమైందని, కొత్తగా వచ్చిన మెజిస్ట్రేట్‌కు పూర్తి వివరాలు తెలనందున పెండింగ్‌లో ఉందని పాత మెజిస్ట్రేట్ వారం రోజుల్లో మెజిస్ట్రేట్ ట్రైనింగ్ పూర్తి చేసుకొని వస్తాడని, వచ్చిన వెంటనే కేసును వివరాలు వెజిటేబుల్ తెరిపి మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు నిందితులను అరెస్టు చేస్తామ న్నారు. నిందితులకు శిక్ష పడేలా చేస్తామని గ్రామ పెద్దల సమక్షంలో తెలిపారు. చట్టం ఎవరికి చుట్టం కాదని ఈ విషయాన్ని అందరూ గమనించాలన్నారు. ఇలాంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడకూడదన్నారు. ధర్నాలో గ్రామ మాజీ సర్పంచ్ కొండలరావు, కల్మూరి కృష్ణ, మృతుడు కాశన్న భార్య సునీత కుమార్తె, బంధువులు శ్రీను, నరసింహ, బాలమ్మ తిరుపతయ్య రామకృష్ణ ఉన్నారు.

మనస్థాపానికి గురై సెల్ టవర్ ఎక్కాను..

మండల పరిధిలోని దేదినేనిపల్లి గ్రామంలో 2023 ఆగస్టు 1న కొంత మంది దుర్మార్గులు మా అన్న కాశన్న దారుణంగా హత్య చేశారని. గురువారం నాటికి సంవత్సరమైనా అంతకులను పట్టుకోకపోవడం వారిని శిక్షించకపోవడం తన కుటుంబానికి న్యాయం న్యాయం జరగలేదని స్థానిక విలేకరులతో శివకాశి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయ వ్యవస్థపై నమ్మకంతో మేము కోర్టుల చుట్టూ తిరుగుతూనే ఉన్నాం. కానీ నేటికీ హంతకులను పట్టుకో కపోవడం వారిని శిక్షించడం జరగలేదని తమకు న్యాయం జరగలేదని మనస్థా పానికి గురై స్టేషన్‌లోని సెల్ టవర్ ఎక్కి ఆత్మహత్యకు ప్రయత్నించానని, ఉన్నత అధికారులు హామీ ఇవ్వడంతో న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉంది. ఇకనైనా ఉన్నత అధికారులు స్పందించి తమ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

'సర్టిఫికెట్ నిబంధనలు మార్చటం సరికాదు'

కందనూలు : వికలాంగుల వైకల్య ధృవీకరణ పత్రాలు పొందేందుకు నిబంధనలను కఠిన తరం చేస్తూ 2016 ఆర్‌పీడబ్ల్యూ చట్టంలోని సెక్షన్ 20కి సవరణలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ముసయిదాను, నోటిఫికేషన్ గెజిట్ ను రద్దు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్‌పీఆర్‌డీ) జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ మెంబర్ కోట్ల గౌతమ్ గురువారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ట్రైని ఐఏఎస్ పూజా ఖేడ్కర్‌పై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో వైకల్య ధ్రువీకరణ పత్రం పొందేందుకు నిబంధనలు కఠినంతరం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం సరైంది కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ రద్దు చేయాలని, వైకల్య ధ్రువీకరణ పత్రం పొందడానికి మార్గదర్శ కాలు సులభతరం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



కోర్టు ఏర్పాటుకు .. భవనాలు పరిశీలించిన జడ్జీ

నవతెలంగాణ - మక్తల్

పట్టణానికి మంజూరైన జూనియర్ సీవిల్ జడ్జీ కోర్టు ఏర్పాటులో భాగంగా అనువైన భవనాల కోసం జిల్లా ప్రధాన న్యాయమూర్తి, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ కోర్టు జడ్జీ మహ్మద్ అబ్దుల్ రఫీ, సీనియర్ సివిల్ జడ్జీ శ్రీనివాస్ గురువారం భవనాలను పరిశీలించారు. బస్టాండ్ సమీపంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యా లయం, మండల మహిళా సమాఖ్య కార్యాలయాలను మొత్తం పరిశీలించారు. కోర్టు ఏర్పాటు కోసం రెండు భవనాలు అనువుగా ఉన్నాయని, త్వరలో నిర్ణయం తీసుకుని వీలైనంత త్వరలో కోర్టు ఏర్పాటుకు చర్యలు తీసుకుం టామన్నారు. అనంతరం మక్తల్ ప్రాంత న్యాయవాదులు.. జిల్లా జడ్జీలను పూలమాల, శాలు వాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మారెడ్డి, చంద్రకాంత్ గౌడ్, గణేశ్, కుమార్, న్యాయవాదులు దత్తాత్రేయ, ఆడెం శ్రీనివాస్, రుమాండ్ల రాజశేఖర్, విజయకుమార్ రెడ్డి, రామ్మోహన్, సూర్య ప్రకాష్, రంకుల ఆనంద్, మహేష్, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

గద్వాల్ గిరిలో.. సమస్యల తిష్ట



నవ తెలంగాణ - ఊట్కూర్

ఏళ్ల తరబడి సమస్యలు తిష్ట వేసిన పట్టించుకునే వారు లేకపోవడంతో సమస్యలు అలాగే మిగిలిపోతున్నాయి తప్పా పరిష్కారం కావడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఎన్నికప్పుడు మాత్రం నాయకులు , మాజీ ప్రజా ప్రతినిధులు తమ దగ్గరికి వచ్చి మీ సమస్యలు మా సమస్యలు కావా అంటూ వాటి పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని చెప్పటమే తప్పా సమస్యలు పరిష్కరించడంలో దృష్టి సారించటం లేదని ఉట్కూర్ మండల కేంద్రంలోని గద్వాల్ గిరి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గద్వాల్ గిరిలో అంతర్గత రోడ్లు డ్రైనేజ్ సరిగా లేకపోవడంతో వర్షాకాలంలో అయితే ఇంటి నుంచి పనుల నిమిత్తం బయటికి వెళ్లాలన్న జంకుతున్న పరిస్థితి ఏర్పడింది. మజీద్ వెనుక భాగంలో అంతర్గత మట్టి రోడు ఉండడంతో వర్షం నీళ్ల రోడ్డుపై నిల్వ ఉండి రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందని ఆ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. అలాగే మురికి కాల్వల సరిగ్గా లేకపోవడంతో రాకపోకలకు అంతరాయంగా ఏర్పడింది. వయసు పైబడిన వారు , పిల్లలు బయటికి వెళ్తే రోడ్డుపై వర్షపే నీరు నిల్వ ఉండడం.. మరోపక్క రోడ్డు చిత్తడి చిత్తడిగా మారడంతో ప్రమాదవశాత్తు కింద పడి పోయే అవకాశాలు లేకపోలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరో పక్క నమాజులకు వెళ్లాలన్న ఇబ్బందికరంగా మారిందని గద్వాల్ మజీద్ అధ్యక్షులు మునీర్ .మైనార్టీ నాయకులు కుర్షిత్ , యాసిన్ ఖాన్ , సలీం , అన్వర్ , అతావుల్లా ఖలీల్ , నాసిర్, హాకీబ్ తదితరులు పేర్కొంటున్నారు.

నాయకులు, అధికారులకు తెలిపిన ఫలితం సున్నా..

గద్వాల్ గిరి లోఅంతర్గత రోడ్డు డ్రైనేజ్ నిర్మాణం విషయం స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులకు తెలిపిన ఫలితం లేదని వాపోతున్నారు . గతంలో మజీద్ వెనుక భాగంలో సీసీరోడ్ వేయాలని అనేకసార్లు మాజీ ప్రజాప్రతినిధికి విజ్ఞప్తి చేసిన ఫలితం లేకుండా పోయిందని ఆ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సగం వరకు సీసీ రోడ్డు వేయడం జరిగిందని, మిగిలిన సగం సీసీ రోడ్డు వేయకపోవడంతో వర్షాకాలంలో వర్షపు నీరు నిల్వ ఉండడంతో దోమలు అధికమై వ్యాధుల బారిన పడే అవకాశాలు లేకపోలేదని ప్రజలు పేర్కొంటున్నారు. ప్రజల సమస్య తమ సమస్యగా భావించే నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు గద్వాల్ గిరి లో నెలకొన్న సమస్యలు కనిపించడం లేదా ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా నాయకులు, సంబంధిత అధికారులు స్పందించి గద్వాల్ గిరిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు.

కంటి వైద్య శిబిరం విజయవంతం



నవతెలంగాణ - మక్తల్

కందూరి రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి సౌజన్యంతో లయన్స్ క్లబ్ మక్తల్ బీమా ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని లయన్స్ క్లబ్ సేవా బీమా భవనం వద్ద లయన్ డీవీ చారి అధ్యక్షతన లయన్ అనుగొండ శ్రీనివాసులు విజన్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ సహకారంతో నిర్వహించిన మెగా కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. దాదాపు వంద మంది వరకు కంటి చికిత్స కోసం హాజరు కాగా, పరీక్షించి కంటి శస్త్రచికిత్స అవసరం ఉన్న ముప్పై మందిని ఆపరేషన్ నిమిత్తం పాలమూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రికి తరలించారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా ఉచిత కంటి వైద్య శిబిరం ఉంటుందని, మఖ్తల్ ప్రాంత వాసులు సద్వినియోగం చేసుకోవాలని డీవీ చారి కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ అంబాదాస్ రావు,సభ్యులు కట్టా వెంకటేష్, సత్యాంజనేయులు, మామిళ్ల పృథ్వీరాజ్, శరణప్ప, రవికుమార్ గౌడ్, కంటి వైద్య నిపుణులు ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేష్ఠం



- ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్లు
- ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

నవతెలంగాణ - ఊట్కూ ర్

తల్లిపాలే బిడ్డకు శ్రేష్ఠం అని ఆయా గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు అన్నారు. గురువారం ఊట్కూర్ మండలంలోని చిన్న పొర్ల ఎర్గట్ పల్లి కొత్తపల్లి గ్రామాలలోని అంగన్వాడి సెంటర్ల లో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్స్ సావిత్రిబాయి, ఇందిరా , సుజాత , అరుణ మాట్లాడుతూ నవజాత శిశువుకు తల్లిపాల్లే రక్షణ కవచం అని తల్లి పాలు నవజాత శిశువును అనేక వ్యాధుల నుంచి రక్షిస్తాయి తల్లిపాలతో కలిగే లాభాలు, తల్లిపాలు ప్రాముఖ్యత, బాలామృతం పిల్లలకు పెట్టే విధానంపై వివరించారు. కార్యక్రమంలో బాలింతలు, గర్భిణులు ,కిశోర బాలికలు , తల్లులు ఆశా కార్యకర్త సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు

ఊట్కూర్ మండలకేంద్రంలో..

తల్లిపాలు తాపడం వల్ల లాభాలు ఎక్కువ ఉన్నాయని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ భవాని అన్నారు. మండల కేంద్రమైన ఊట్కూర్ లోని ఉపకేంద్రం - బీ సంబంధించిన అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలపై సమావేశం నిర్వహించారు. సమావేశానికి గర్భిణులు, బాలింతలు, తల్లులను ఉద్దేశించి మాట్లాడుతూ తల్లిపాల యొక్క ప్రాముఖ్యత వాటి ఉపయోగాలు తల్లిపాలు తాపడం వల్ల లాభాలు తాపకపోవడం వల్ల జరిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే తాపాలని, ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు అదనపు ఆహారం అలవాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆరోగ్య విస్తరణ అధికారి విజయకుమార్, పర్యవేక్షకులు నరసింహులు,అంగన్వాడీ కార్యకర్తలు జ్యోతి, ఆశా కార్యకర్త శివమ్మ పాల్గొన్నారు

నర్వ : తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని, బిడ్డ జన్మించిన రోజు నుంచి తాగించే ముర్రుపాలుతోనే బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని నర్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి కృష్ణప్రియ పేర్కొన్నారు. నర్వ మండల పరిధిలోని ఉందేకోడు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం 3లో అంగన్వాడీ కార్యకర్త అనురాధ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ వారోత్సవాల్లో వైద్యాధికారిణి పాల్గొని పలు సూచనలు చేశారు. బిడ్డ ఆరోగ్యంగా జీవించేందుకు పుట్టిన వెంటనే తల్లిపాలు పడితే బిడ్డలో రోగనిరోధక శక్తి పెరుగుతుందని, తల్లి బిడ్డల మధ్య అనుబంధాన్ని పెంచుతుందని, బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలను బిడ్డకు తప్పక పట్టించాలన్నారు. తర్వాత ప్రతి రెండు గంటలకు పడుతూనే ఉండాలని సూచించారు. బిడ్డకు పాలిచ్చే తల్లులకు మధుమేహం, రక్తపోటు,సమస్యలు వచ్చే అవకాశం చాలా తక్కువ అని, పోషణకు కావలసిన నీరు, చక్కెర, ప్రోటీన్లు, మినరల్స్ సమపాలలో అందుతాయన్నారు. తల్లిపాలు రోగ నిరోధక శక్తిని పెంచుతాయని అన్నారు. వ్యాధులు ఇతర జబ్బులు రాకుండా కాపాడుతుందన్నారు. గర్భిణులకు, మహిళలకు, బాలింతలకు సూచించారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా బిడ్డకు తల్లి పాలే పట్టాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బాలమణి, నర్సమ్మ ఏ ఎస్ ఎం, ఆశా కార్యకర్త శివలింగమ్మ మహిళలు, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.





పోతుల ఎంకన్న ఆశయాలను కొనసాగిద్దాం

- సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ నాయకులు



నవ తెలంగాణ - ఊట్కూర్

కామ్రేడ్ పోతుల వెంకన్న ఆశలను కొనసాగిద్దాం అని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ నాయకులు కార్యకర్తలు అన్నారు. పోతుల ఎంకన్న 13 వర్ధంతి సందర్భంగా మండలంలోని బిజ్వర్ గ్రామంలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు, ర్యాలీ నిర్వహించారు. అలాగే పోతుల ఎంకన్న స్థూపానికి పులామలతో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.కిష్టన్న . పులామల వేసి నివాళులర్పించారు.సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి సలీం ,డివిజన్ నాయకులూ వెంకట్ రెడ్డి, గ్రామ నాయకులు మల్లేష్ మాట్లాడుతూ పోతుల ఎంకన్న, రైతు కూలీ సంఘంలో నాయకునిగా గ్రామ ఎంపీటీసీ గా గెలు పొంది మండలంలో ఎంపీటీసీగా పేరు గాంచా రన్నారు. ఎంతటి సమస్యలు వచ్చినా ధైర్యం తో ఎదురుకొనేవారన్నారు. వెంకన్న 2011లో మరణించారని పేర్కొన్నారు.తను నమ్మిన పార్టీ అభివృధి కావలని , పీడిత ప్రజలు, యువకులు అందరూ కమ్యూనిస్టు పార్టీలో ఉంటేనే వాళ్ళ సమస్యలు పోతాయని చెప్పేవాడన్నా విషయాన్ని గుర్తు చేశారు. తన సొంత సమస్యల కన్న ప్రజల సమస్యలె తన సమస్యలు అని బావించేవాడన్నారు. ఎంకన్నను ప్రజల మనిషి గా , ధైర్య వంతుడిగా, నేర్పిన కమ్యూనిస్టు పార్టీ ప్రజలు అంద`రూ ముఖ్యంగా దళితుల ఆలోచించాలన్నారు. తను నమ్మి న ఆశయాలు సాధించాలంటే తను నమ్మిన సిద్ధాంతాన్ని ముందుండి నడవాలన్నదే వెంకన్న కు అందించే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పోర్ల నరసింహా, గోవర్ధన్ రెడ్డి, గోవిందు, మహేందర్, పిర్కి హన్మాన్న, చెన్నప్ప, కథలప్ప, అంజప్ప, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బేసరత్తుగా ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలి

- మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పీ. నరసింహ గౌడ్



నవతెలంగాణ - మక్తల్

అసెంబ్లీలో బీఆర్ఎస్ పార్టీ మహిళా ఎమ్మెల్యేలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యానాలను వెంటనే ఉపసంహరించుకుని, బేసరత్తుగా క్షమాపణ చెప్పాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పీ. నరసింహ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా ఎమ్మెల్యేలైన సబిత ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డి లను అవమానించడం అంటే అది తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మహిళను అవమానపరిచిన విధంగానే బీఆర్ఎస్ పార్టీ భావిస్తుందన్నారు. మహిళల పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రికి ఏమాత్రం గౌరవం ఉన్న వెంటనే వారికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు వేస్తున్న ప్రశ్నలకు జవాబు చెప్పలేని పరిస్థితిలో సభను తప్పుదోవ పట్టించాలని దురుద్దేశంతోటే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇలాంటి చర్యలకు పూనుకోవడం జరుగుతుందన్నారు. ఈ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు. అంతేగానీ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను అవమానపరిచి, బెదిరింపులకు గురిచేయడం సరికాదని అన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి తన వ్యాఖ్యాలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జుట్ల చిన్న హనుమంతు, మక్తల్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు అన్వర్ , హుస్సేన్, మొగిలప్ప , జగ్గలి రాములు , మాగనూర్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లారెడ్డి , అనుగొండ మాజీ సర్పంచ్ కొత్త కాపు గోవర్ధన్ రెడ్డి , బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నరసింహ రెడ్డి , కుమ్మరి రవి , జుట్ల శంకర్, రాజు , అశోక్ కుమార్ గౌడ్ , శివారెడ్డి , జుట్ల సాగర్ , ఎలిగండ్ల బాలప్ప, గుడిగండ్ల అనిల్ కుమార్ , శ్రావణ్ కుమార్, మహిముదు , మానాన్ , రషీద్ తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తాం..

నవ తెలంగాణ - క్రిష్ణా

ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు వెల్లడించిన తీర్పును స్వాగతిస్తున్నట్లు కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి బీ. కృష్ణ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీలకు విద్యా, ఉద్యోగాలలో జనాభా ప్రతిపాదికన వర్గీకరణ చేయాలనే డిమాండ్ కు గురువారం సుప్రీంకోర్టు సానుకుల తీర్పును వెల్లడించడంతో ఆ తీర్పును స్వాగతిస్తున్నట్లు తెలిపారు, ఈ తీర్పు వెనుకబడిన కులాలకు ఎంతో చేయూత నిస్తుందని అభిప్రాయపడ్డారు. ఇదే సందర్భంలో పార్లమెంట్లో ఎన్డీఏ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని విజ్ఞప్తి చేశారు.

సీఎం చిత్రాపటానికి పాలాభిషేకం..



నవ తెలంగాణ - వెల్దండ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణ మాఫీ చేసి చూయించారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లాలు నాయక్ , రమేష్ నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఐక్యత ఫౌండే షన్ కార్యాలయంలో సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి పిలుపుమేరకు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్య క్రమంలో వెంకట్ నాయక్ , కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్ నాయక్ ,దేశ్యా నాయక్ , హనుమంతు నాయక్ ,గోపాల్ , గోవర్ధన్, భీమ్యా , శ్రీను ,రఘు, కొండల్, దేవిలాల్ తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కిరణ్



నవతెలంగాణ - మక్తల్

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు ఎస్ కిరణ్ విమర్శించారు. మక్తల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో కొత్త రేషన్ కార్డులు , కొత్త పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ పార్టీ మక్తల్ కార్యదర్శి భగవంతు అధ్యక్షత వహించగా సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు ఎస్ కిరణ్, కళ్యాణం రాజు, పంచదేవ్ పాడు రాజు, పివోడబ్ల్యు జిల్లా కోశాధికారి మహాదేవి హాజరై మాట్లాడుతూ గత సంవత్సరం డిసెంబర్లో ప్రజలకు అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ఏడు నెలలు గడుస్తున్నా ఆరు గ్యారెంటీ లు అమలు చేయలేదన్నారు. గత జనవరి నెలలో ఆరు నెలల క్రితం ప్రజా పాలన దరఖాస్తులను ప్రజలు సమర్పించారని, పేదలందరికీ కొత్త ఆసరా పింఛన్లను రూ. 4000, వికలాంగులకు రూ.6000 పెంచి ఇస్తామని, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు , ఇండ్లు , ఇండ్ల స్థలాలు , వ్యవసాయ కూలీలకు, సంవత్సరానికి రూ. 12,000 జీవన భృతిని ఇస్తామని , రైతు భరోసా ఎకరానికి రూ.15000 చొప్పున ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ను ప్రకటిస్తామని, అందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చారన్నారు. ప్రజాపాలనలో విస్తృతంగా దరఖాస్తులు తీసుకున్నా వాటి ఊసే లేకుండా పోయిందన్నారు. రైతు భరోసా రైతులకు అందలేదని, ఎకరానికి రూ.15000 చొప్పున ఇస్తామన్న వాగ్దానం నెరవేరలేదన్నారు. 10 ఎకరాల వరకు రైతు భరోసా తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు తక్షణమే జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని, నిరుద్యోగులందరికీ జీవన భృతి కల్పించా లని డిమాండ్ చేశారు . విద్యార్థుల ఫీజు రీయింబర్స్ బకాయిలను ఆరోగ్యశ్రీ బకాయిలను తక్షణమే చెల్లించాలన్నారు. ప్రజల, రైతుల సమస్యలపై ఐక్యంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. అందుకు ఆగస్టు 8వ తారీఖున జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముట్టడి , ఆగస్టు 21న చలో హైదరాబాద్ కార్యక్రమం లో జరిగే ఆందోళనలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ధర్నా అనంతరం డిమాండ్స్ తో కూడిన విజ్ఞాపన పత్రాన్ని మక్తల్ తహసీల్దార్‌కి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాధ్వార్ నరేష్, వెంకటయ్య, మల్లేష్, గోపాల్, రాములమ్మ నరసమ్మ, లక్ష్మి, నరసింహులు, రుద్రసముద్రం వెంకటయ్య, ఆంజనేయులు, రాము ప్రజలు కాత్రేపల్లి వెంకటయ్య, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ధన్వాడ

ధన్వాడ తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ మండల నాయకులు వై నరసింహ అధ్యక్షతన మహిళలు, రైతులు , కూలీలు నిరుద్యోగులు, ప్రజలు ధర్నా నిర్వహించారు. ధర్నా కు హాజరైన సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ జిల్లా నాయకులు సలీం, బోయిన్పల్లి రాము, డివిజన్ నాయకులు జీ. కృష్ణయ్య, వై రాజులి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గత సంవత్సరం డిసెంబర్లో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని, ఏడు నెలలు గడుస్తున్నా ఆరు గ్యారెంటీ లు అమలు చేయలేదన్నారు. ఇందిరమ్మ పథకంలో ఇల్లు మంజూరు చేస్తామన్న ఒక్కో ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇస్తామన్న ప్రజాపాలనలో విస్తృతంగా దరఖాస్తులు తీసుకున్నా.. వాటి ఊసే లేకుండా ఉందన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నది నేటికీ రైతు భరోసా రైతులకు అందలేదన్నారు. ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయాలన్నారు. రేషన్ కార్డు ప్రాతిపదిక కాకుండా అన్ని అప్పులను రద్దుచేసి కొత్త అప్పులను రైతులకు అందించాలన్నారు. ప్రతి గ్రామంలో రైతులను ధరణి లో భూ సమస్యలు పరిష్కారం కాక నేటికీ సతమతమవుతున్నారని, ధరణిని రద్దు చేస్తాం అన్న రేవంత్ రెడ్డి మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ విడుదల కాలేదని, నిరుద్యోగ ఖాళీలపై ప్రకటన రాలేదని, శ్వేత పత్రాన్ని ప్రకటించి నిరుద్యోగులకు తక్షణమే జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలన్నారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ఆరోగ్యశ్రీ బకాయిలను తక్షణమే చెల్లించాలన్నారు. ప్రజల రైతుల సమస్యల కోసం ఐక్యంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ సింధుజకి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సం ఘం నాయకులు పార్వతమ్మ , సావిత్రమ్మ , అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం మండల నాయకులు కథలప్ప, పీకే రాములు , ఎం తిమ్మన్న, తెలుగు ఆంజనేయులు, రాము గౌడు, పీ వై ఎల్ నాయకులు బండ శీను పాల్గొన్నారు.

నవ తెలంగాణ - ఊట్కూర్

రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు రామాంజనేయులు , వెంకటరెడ్డి , ఎల్కోటి చెన్నప్ప , ఈశ్వర్ కోరారు. సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మండల కేంద్రమైన ఊట్కూర్ లోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ మండల కార్యదర్శి రామాంజనేయులు అధ్యక్షత వహించగా పార్టీ డివిజన్ నాయకులు జి వెంకట్ రెడ్డి, ఎల్ కోటి చెన్నప్ప ,ఈశ్వర్‌లు మాట్లాడుతూ గత డిసెంబర్ నెలలో అధికారంలోకి వచ్చిన కొత్త ప్రభుత్వం ఇచ్చిన హమీ ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రేషన్ కార్డు లేక 10 సంవత్సరాల నుంచి ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారని, అదేవిధంగా ఉమ్మడి కుటుంబాలలో ఉండడానికి ఇల్లు లేక ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. పింఛన్లను పెంచాలని, బీడీ కార్మికులకు పీఎఫ్ తో సంబంధం లేకుండా జీవన భృతి పింఛన్ఇవ్వాలని, 18ఏళ్లు దాటిన ఆడబిడ్డలకు మహాలక్ష్మి పథకంలో రూ. 2500 వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డు ఇవ్వాలని, ఇంటి స్థలం లేనివారికి ఇంటి స్థలం, గృహ నిర్మాణానికి రూ.10 లక్షల రూపాయలు ఇవ్వాలని , అర్హులైన వారందరికీ ప్రభుత్వం వాగ్దానం ప్రకారం పింఛన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ధరణి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు కనకరాయుడు , లొట్టి గోవిందు, అఖిలభారత రైతు సంఘం మండల అధ్యక్షుడు చంద్రాములు, కొత్తపల్లి మల్లేష్ ,అంజప్ప,కే లింగప్ప ,బాబు తదితరులు పాల్గొన్నారు.





5
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ-గద్వాల
శుక్రవారం | ఆగస్టు 02, 2024 | www.navatelangana.com

ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణా రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు గురువారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌక్ వద్ద మాజీ జెడ్పీటీసీ, బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో శాసన సభ్యురాలు, మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి, సునీత లక్ష్మారెడ్డిని ఉద్దేశించి బుధవారం అసెంబ్లీలో ముఖ్యమంత్రి అగౌరవంగా అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బాసు శ్యామల,హనుమంతు నాయుడు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై అనుచిత వ్యాఖ్యాలు చేయడం తగదన్నారు. బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలతో పాటు తెలంగాణలోని మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, అంగడి బసవరాజు, మోనేష్, తిరుమలేష్ నాయుడు, రాజు నాయుడు, బాసు గోపాల్, టవర్ ముక్బాల్, తప్పెట్ల మోరుసు తిమ్మప్ప, గట్టు మాజీ ఎంపీటీసీ రాము, బోజ్జయ్య, ముని, హుస్సేన్, గట్టు వెంకటేష్, కంగారు తిమ్మప్ప, ప్రహ్లాద్, అన్వార్, గోపీ, లోకేష్, వీరేష్, బలిగెర ఏసన్న, దోర్నాల వీరేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు



నవతెలంగాణ - మల్దకల్

రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యాక్రమంలో భాగంగా మండలంలోని పెద్దొడ్డి గ్రామ ప్రాథమిక పాఠశాలలో గురువారం మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ విజయకాంత్ , డాక్టర్ సమీనా కౌజర్‌ల ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైన వాళ్లకు ఐరన్ టానిక్, విటమిన్ టాబ్లెట్స్ పంపిణీ చేశారు. కొందరి విద్యార్థుల గాయలకు డ్రెస్సింగ్ చేసి మందు పూశారు. ఐదుగురిని మల్దకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రిఫర్ చేశారు. వానకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించడంతో పాటు తీసుకోవల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం వెంకటయ్య , ఉపాధ్యయులు నాగ రాజు, దస్తగిరి , ఏఎన్ఎం ఊర్మిళ , గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు .

ఎస్సీ వర్గీకరణపై ..
సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

- దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్



నవతెలంగాణ - ధరూర్

ఎన్నో ఏళ్ల నుంచి మాదిగ మాదిగ ఉపకులాల పోరాటం వారి కృషి ఫలించిందని దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్ తెలిపారు.ఎస్సీ వర్గీకరణపై కేంద్రప్రభుత్వం మద్దతు తెలపడంతోనే సుప్రిం కోర్టులో వర్గీకరణపై సానుకూలంగా తీర్పు వచ్చిందని అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణా వచ్చిన సమయంలో ప్రత్యక్షంగా మాదిగ, మాదిగ ఉపకులాలకు న్యాయం జరిగే విధంగా చూస్తానని మాట ఇచ్చి నిలబెట్టుకున్నారని, వారికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. మందకృష్ణ మాదిగకు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి మాదిగ , మాదిగ ఉప కులాల సామాజిక వర్గం రుణపడి ఉంటుందని అన్నారు.

ఏన్నో ఏళ్ల పోరాటం ఫలించింది

- ఎమ్మార్పీఎస్ నాయకులు



అలాగే ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని , ఏన్నో ఏళ్ల నుంచి చేస్తున్న పోరాటం ఫలించిందని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంజనేయులు, శంకర్,శరన్,జగన్‌పేర్కొన్నారు. ధరూర్ మండల కేంద్రంలో విలేకరులతో వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పొందుపర్చిన ఎస్సీ రిజర్వేషన్ ఫలాలు, మాదిగ ఉప కులాలు అందుకోవడంలో నష్టపోయారని అన్నారు.సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీక రణపై ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామన్నారు.ఎన్నో ఏళ్ల నుంచి మాదిగ ఉపకులాల పోరాటం చేసినట్లు పేర్కొన్నారు.గత ముప్పై ఏళ్ల నుంచి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ , ఎస్సీ వర్గీకరణపై పోరాటం చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 1994 నుంచి శాంతియుతంగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో చేస్తున్న ఎస్సీ వర్గీకరణ దండోరా ఉద్యమానికి సహకరించిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలు, ప్రజాస్వామ్యవాదులకు శుభాకాంక్షలు తెలిపారు.

మందకృష్ణకు రుణపడి ఉంటాం

- యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు శ్రీనివాస్



నవ తెలంగాణ - గట్టు

ఎన్నో ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడుతున్నా ఫలితం మాత్రం ఫలించకుండా పోయింది.దీంతో ధీరుడిలా పోరాడుతూ నేనున్నాను అం టూ అడుగులు వేస్తూ ఒక స్థాయికి తీసుకెళ్లిన మందకృష్ణకు ఎప్పుడు రుణ పడి ఉంటాం. సుప్రీం కోర్టు తీర్పుతో మంద కృష్ణమాదిగ భావోద్వేగం మీడియా ఎదుట కంటనీరు పెట్టుకున్న మంద కృష్ణ తమ 30 ఏళ్ల పోరాటానికి న్యాయం జరిగిందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పు న్యాయాన్ని బతికించి ందని అన్నారు. ఈ ప్రక్రియ వేగవంతానికి కృషి చేసిన ప్రధాని, అమిత్‌షా, వెంకయ్యనాయుడు, కిషన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. వర్గీకరణకు కృషి చేసిన చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

భౌతిక కాయానికి నివాళి

- బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాసు హనుమంతు నాయుడు

నవతెలంగాణ - గట్టు

మండలంలోని బలిగెర గ్రామానికి చెందిన గంగాధర్ తల్లి అంగడి తాయమ్మ అనారోగ్యంతో గురువారం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాసు హనుమంతు నాయుడు వారి స్వగృహానికి చేరుకొని ఆమె భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నూర్‌పాషా, రాజు నాయుడు, పొగాకు ఈరన్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బోర్డు ఇలా.. సమాచారం తెలిసేది ఎలా..?

నవతెలంగాణ - ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెచ్చరిక సూచిక బోర్డులో అక్షరాలు కనిపించకుండా పోయాయి. దీంతో సందర్శకులు ఈ బోర్డులో ఏమి రాసి ఉందో తెలియని పరిస్థితి నెలకొంది. సందర్శకుల నీటి సమీపంలో వెళ్లి ఫోటోలు సెల్ఫీలు తీసుకుంటున్నారు. ఈ సూచిక బోర్డులో ఏం రాశారో తెలిసేవిధంగా బోర్డు ఏర్పాటు చేసి సందర్శకులు నీటి సమీపంలో వెళ్లకుండా తగ్గిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



అర్హులందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు పంపిణీ చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఉప్పేరు నరసింహ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

అర్హులందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఉప్పేరు నరసింహ డిమాండ్ చేశారు. గురువారం రెండు పడక గదుల ఇళ్లను వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని జమ్మిచేడు , అంబేద్కర్ నగర్ , రాంనగర్ , మోహిన్ మీళ్ల లోని లబ్ధిదారులను కలిసి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్ట ణంలోని రెండు పడక గదుల లబ్ధిదారులు ప్రజా పోరా టాలు ఉద్యమాల ద్వారానే తమ హక్కులు సాధించుకోగలుగుతారని అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా అందజేయాల్సిన బాధ్యత జిల్లా అధికార యంత్రంగం, స్థానిక ప్రజా ప్రతినిధులపై ఉందని అన్నారు. అధికార యంత్రాంగం స్థానిక ప్రజాప్రతినిధులు తమ బాధ్యతలను విస్మరిస్తే ప్రజలు పోరాటాలు, ఉద్యమాల ద్వారా తమ హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. అర్హులమైనప్పటికీ ఎందుకు రెండు పడక గదుల ఇల్లు పంపిణీ చేయలేదని స్థానిక ప్రజాప్రతినిధులు నిలదీయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకయ్యే ఖర్చు ప్రజల నుండే ప్రభుత్వం పన్నుల రూపంలో వసూలు చేస్తున్నదని, తమ న్యాయమైన వాటాను దక్కించుకునేంత వరకు ప్రజలు పోరాట బాట పట్టక తప్పదన్నారు. గత ప్రభుత్వ హయాంలో కొనసాగిన ఒంటెద్దు పోకడలు, నియంతృత్వ విధానాలు నేటికీ కొనసాగుతున్నాయని విమర్శించారు.రాష్ట్రవ్యాప్తంగా పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) పార్టీ చేసిన సుదీర్ఘ పోరాట ఫలితంగా రాష్ట్రంలో గత ప్రభుత్వం రెండు పడక గదుల ఇళ్లనిర్మాణానికి శంకుస్థాపన చేసిందని అన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తయినప్పటికీ వాటిని లబ్ధిదారులకు అందజేయడంలో జిల్లా అధికార యంత్రాంగం , స్థానిక ప్రజాప్రతినిధులు అలసత్వం వహిస్తున్నారని విమర్శించారు. సొంత ఇల్లు అనేది పేదవారి కల అని, ప్రభుత్వ ఇచ్చినట్లు ఇచ్చి వాటిని పంపిణీ చేయకుండా తాత్సారం చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. రెండు పడక గదుల ఇళ్ల లబ్దిదారులకు రాజకీయాలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి వెంటనే పంపిణీ చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అర్హులైన లబ్ధిదారులకి రెండు పడక గదుల ఇళ్లను పంపిణీ చేసేంతవరకు సీపీఐ(ఎం) పోరాడుతోందని అన్నారు. లబ్ధిదారులలో బీసీ , ఎస్సీ , ఎస్టీ, మైనార్టీ వర్గాలకు చెందిన వారే ఉన్నారన్నారు. సీపీఐ(ఎం) చేస్తున్న న్యాయబద్ధమైన పోరాటానికి అన్ని రాజకీయ పార్టీలు , సామాజిక ప్రజా సంఘాలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గజేంద్ర ,కళ్యాణ్ రాము, విష్ణు , వెంకటేష్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



తల్లిపాల ఆవశ్యకతపై ప్రచారం నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ నర్సింగరావు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో తల్లిపాల ఆవశ్యకతపై గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు అధికారులను ఆదేశించారు. గు రువారం కార్యాలయంలోని తన ఛాంబర్‌లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం తల్లిపాల వారోత్సవాలలోని ప్రతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా మన జిల్లాలో నిర్వహించాలని సూచించారు. మండల స్థాయిలో వైద్యశాఖ, ఐసిడిఎస్ శాఖలు సంయుక్తంగా సమావేశాలు నిర్వహించి తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేసే విధంగా రోజువారి కార్యక్రమాలు నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. జిల్లాలో బ్రెస్ట్ ఫీడింగ్ పెంపు కోసం అధికార యంత్రాంగం పూర్తి బాధ్యతతో పని చేయాలన్నారు. ప్రసవం సాధారణంగా జరిగినా లేక సిజేరియన్ ద్వారా పుట్టిన శిశువుకు గంటలోపు తల్లిపాలు పట్టించాలన్నారు. ముర్రుపాల విశిష్టత వివరించాలని, ముర్రుపాలు బిడ్డ ఎదుగుదలకు, రోగ నిరోధక శక్తి పెంచేందుకు దోహద పడుతుందని, ఈ అంశాన్ని విస్తృతంగా గర్భిణులకు తెలియజేయాలని అన్నారు. కొందరు తల్లులు తమ ఉద్యోగ, ఆరోగ్య రీత్యా, ఇతరత్రా కారణాలతో పోత పాలు పడుతున్నారని, వారికి తల్లిపాల ఆవశ్యతపై అవగాహన కల్పించాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో విస్తృతంగా ప్రచారం చేయడానికి ఆడియో క్లిప్స్, వీడియో క్లిప్స్ రూపొందించాలని సూచించారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతపై ముద్రించిన కరపత్రాలను సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సిద్దప్ప, జిల్లా కో-ఆర్డినేటర్ కళ్యాణ్ , సీడీపీఓలు, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.



జూరాలకు స్వల్పంగా పెరిగిన వరద

- 42 గేట్లు ఎత్తివేత
- కొనసగుతున్న విద్యుత్ ఉత్పత్తి

నవతెలంగాణ - ధరూరు

జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూర్ మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు దగ్గర గురువారం అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ప్రాంతం నుంచి నారాయణపూర్ డ్యాం నుంచి 3 లక్షల 12వేల క్యూసెక్కుల నీరు జూరాలకు వచ్చి చేరుతోంది. జూరాలలో 45గేట్లు ద్వారా 2 లక్షల 98వేల 827 క్యూసె క్కుల నీటిని శ్రీశైలం జలాశయంలోనికి వదులుతున్నారు. ఈ సందర్భంగా జూరాల ప్రాజెక్టులో నీటిమట్టం 317.680 నీటిమట్టం ఉండగా జూరాల జెన్‌కో జల విద్యుత్ కేంద్రం ద్వారా 5 యూనిట్లో 17 వేల 812 జల విద్యుత్ కేంద్రం ద్వారా దిగువకు వదులుతున్నారు. నెట్టెంపాడుకు 750 కోయిల సాగర్ 630 లెఫ్ట్ కెనాల్‌కు 820 రైట్ కెనాల్‌కు 658 ఫైనల్ కాలువకు 850 క్యూసెక్కుల నీటిని భీమా లిఫ్ట్‌కు 750 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. జూరాల ప్రాజెక్టు నుంచి మొత్తం దిగువకు 3 లక్షల 20వేల 392 క్యూసె క్కుల నీటిని శ్రీశైలంలోనికి వదులుతున్నట్లు పీజేపీ అధికారులు తెలిపారు.

ప్రణాళికతో ముందుకు సాగాలి

- మండల విద్యాధికారి శివప్రసాద్



నవ తెలంగాణ - ఉండవల్లి

విద్యాభివృద్ధి కోసం ఉపాధ్యాయులు ప్రణాళికతో ముందుకు సాగాలని మండల విద్యాధికారి శివప్రసాద్ అన్నారు. గురువారం అలంపూర్ చౌరస్తాలోని విశ్వశాంతి స్కూల్లో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులతో కాంప్లెక్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలుగు ఇంగ్లీషు లెక్కలపై పిల్లలకి అర్థం అయ్యేవిధంగా బోధించాలని మానిటరింగ్ శిక్షకులు ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ప్రత్యేక బోధనలతో ప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టడంతో నూతన విద్యా విధానానికి నాంది పలికిందని అన్నారు. మండలం నుంచి బదిలీలైన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామకృష్ణ ఆయా పాఠశాలని కాంప్లెక్స్ ప్రధానో ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

30ఏళ్ల సుదీర్ఘ ఉద్యమ ఫలితం ఎస్సీ వర్గీకరణ

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు డీకే సుందరరాజు



నవ తెలంగాణ - మల్దకల్

30ఏళ్ల సుదీర్ఘ ఉద్యమ ఫలితం ఎస్సీ వర్గీకరణ అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు డీకే సుందరరాజు అన్నారు. గురువారం ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బాణాసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణకు చట్ట బద్ధత కల్పిస్తూ ఆమోదం తెలిపిన శుభ సందర్భంగా మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి మిఠాయి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం చేస్తూ జాతి భవిష్యత్తుకు ఆర్థిక ,సాంఘిక, రాజకీయ రంగాలలో రిజర్వేషన్ కావాలని పోరాటం చేసిన నాయకుడు మందకృష్ణ అన్నారు. దళిత జాతి ముద్దు బిడ్డ, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మంద కృష్ణమాదిగ మాదిగ చిరకాల వాంచ ఫలించిందన్నారు.ఎస్సీ రిజర్వేషన్‌పై ఏబీసీడీ ఉపకులాలుగా చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని ధర్మాసనం కీలక తీర్పు వెల్లడించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు లక్ష్మన్న, అడ్డాకుల మోషన్న, లక్ష్మన్న, తిమ్మన్న, యాకోబు, రంజిత్ కుమార్, అమృతు, జమ్మన్న, సామేలు, జయానందం, చిన్నరాజు, పురుషోత్తం, మల్లేష్, ఇసాక్, జయరాములు, యువరాజు, మేస్త్రి నర్సిం ములు, మధు, తిమ్మప్ప, శ్యాంసన్ , యోహాను, రాజు, యాకోబు, అశోక్, దేవరాజు, రాజశేఖర్, వి కాస్, తిక్కన్న ప్రభుదాస్ సుధాకర్, ఏసన్న, ఇర్మియ, సత్యం తదితరులు పాలొన్నారు.



ఎస్ఐకి సన్మానం



నవతెలంగాణ - ధరూరు

ధరూరు మండల నూతన ఎస్ఐ అబ్దుల్ సుకూర్‌ని జాతీయ కాంగ్రెస్ కేకేసి ధరూర్ మండల అధ్యక్షుడు సీ.రాముడు గురువారం మర్యాద పూర్వకంగా కలిసి, పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్ల బీడు గ్రామ కూర్వ సంఘం ఉపధ్యక్షుడు నరసింహులు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఏషన్న, హసిరెడ్డి , పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు శానిటేషన్, సెక్యూరిటీ కార్మికుల జీతాలు చెల్లించాలి

- మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహ్మా



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లాల్లో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ, పేషెంట్ కెర్ వర్కర్స్ కు జీతాలు చెల్లించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ ఆరోపించారు. గురువారం నిర్వహించిన గద్వాల జిల్లా హాస్పిటల్ కార్మికుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎలైన్ కాంట్రాక్టు ఏజెన్సీ సక్రమంగా జీతాలు, ఈ ఎస్ ఐ, పీ ఎఫ్ ఇవ్వకుండా కార్మికుల పొట్టకొడుతూ అన్యాయం చేస్తున్నారని అన్నారు. వర్కర్ల పై కాంట్రాక్టర్, సూపర్ వైజర్ చేస్తున్న అన్యాయంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్పత్రిలో 220బెడ్లకు 100 మంది వర్కర్స్ పనిచేయాల్సి ఉన్నప్పటికీ 50 మందితోనే పని చేయిస్తూ ఇబ్బందులు కలిగిస్తున్నారని విమర్శించారు. కాంట్రాక్టు అగ్రిమెంట్ ప్రకారం.. 140 బెడ్లకు అనుమతి ఉన్నా ఇంకా 20మంది వర్కర్లను పెంచుకో కుండా అన్ని విధాలుగా ఉన్నవారితో వెట్టి చాకిరీ చేయిస్తూ వర్కర్ల పైన దౌర్జన్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కాంట్రాక్టర్‌ను తొలగించి డీఎంఈ ప్రకారం.. 220 బెడ్లకు 100మంది వర్కర్లను నియమించేందుకు కలెక్టర్ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్న ఇలాంటి కాంట్రాక్టర్లను భవిషత్‌లో తీసుకోకుండా కార్మికులకు సరైన జీతాలు, భద్రత కల్పించే కాంట్రాక్టర్లకు మాత్రమే టెండర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిచో జిల్లా హాస్పిటల్ కార్మికుల పెండింగ్ జీతాలు, వర్కర్ల తొలగింపు వంటి సమస్యలపై కాంట్రాక్టర్‌కు వ్యతిరేకంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బీ. ఆంజనేయులు, మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు వెంకటస్వామి, కార్మిక నాయకుడు వెంకట్రామిరెడ్డి , పర్ష, చామంతి, లక్ష్మణ్, మతిన్, భాష, వెంకటేశ్వరీల తోపాటు సెక్యూరిటీ, శానిటేషన్, పెషెంట్ కేర్ వర్కర్స్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్‌గా గోపాల్‌రావు



నవతెలంగాణ - వెల్దండ

మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా గోపాల్ రావు బదిలీపై వచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ గా పని చేస్తున్న సంజీవరెడ్డి బదిలీపై హయత్ నగర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా బదిలీపై వెళ్లారు. గోపాలరావు బదిలీపై వెల్దండ కళాశాల ప్రిన్సిపాల్‌గా గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం నూతన ప్రిన్సిపాల్ గోపాలరావును శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

వీధి కుక్కల స్వైర విహారం ..చిన్నారికి తీవ్ర గాయాలు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల పట్టణంలోని 3వ వార్డు పరిధిలోని హమాలీ కాలనీలో వీధి కుక్కలు స్వైర విహారం చేసి ఇద్దరు చిన్నారులపై దాడి చేశాయి. ఈ దాడిలో చిన్నారులు హస్మిత, రీషికి తీవ్ర గాయాలయ్యాయి. చిన్నారులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.